(మొదటి పేజీ తరువాయిలు)

## సాహితీ ఫార్మాలో భారీ పేలుడు

అక్కడికక్కడే కొన ఊపిరి స్థాయికి చేరుకోగా ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా ప్రాణాలు కోల్పోగా సుమారు 20 మంది వరకు గాయాలపాలయ్యారు. సాహితీ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్‌లో కంపెనీగా నమోదైంది. 9 కోట్ల పెట్టుబడితో నిర్మించబడిన ఈ ఫ్యాక్టరీకి గాదిరాజు శ్రీధర్‌రాజు, నడింపల్లి నాగరాజు, పెనుమత్స ఆంజనేయ రాజు 2021 నుండి డైరెక్టర్లుగా పనిచేస్తున్నారు. ప్రమాదం జరుగగానే అధిక సంఖ్యలో కార్మికులు బయటకురాగా మరికొందరు లోపల చిక్కుకున్నట్లు భావిస్తున్నారు.

## రేపు గిరిప్రదక్షిణ

నేరుగా వెంకోజీపాలెం చేరుకొని జ్ఞానానంద ఆశ్రమం మీదుగా హెచ్‌బీ కోలనీ, సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్, కైలాసపురం, మురళీనగర్, మాధవధార మార్గంలో నడిచి మాధవధార వద్ద గల మాధవస్వామి ఆలయాన్ని సందర్శిస్తారు. అక్కడ నుండి మరల ఎన్ఎస్‌టీఎల్ మీదుగా గోపాలపట్నం పెట్రోల్‌బంక్ వరకు వెనుకవైపు మార్గంలో నడిచి ప్రహ్లాదపురం మీదుగా తొలిపావంచ వద్దకు చేరుకుంటారు. భక్తుల సౌకర్యార్థం అనేకమంది పాలు, మజ్జిగ, మిఠాయిలు, రకరకాల ప్రసాదాలు, పులిహోర, మంచినీరు, పండ్లు వంటివి వితరణ చేస్తారు. కొన్నిచోట్ల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు వైద్యులు కూడా అందుబాటులో ఉంటారు. జీవీఎంసీ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని గిరిప్రదక్షిణ చేయు భక్తులకు అనేక సౌకర్యాలు, మొబైల్ టాయిలెట్లు, మంచినీరు, ఆరోగ్య సేవలు వంటివి కల్పిస్తోంది. ట్రాఫిక్‌కు రద్దీ ఏర్పడినా ఎటువంటి ఆటంకాలు కలుగకుండా భారీస్థాయిలో పోలీసు సిబ్బంది ఎక్కడికక్కడ పరిస్థితులు చక్కదిద్దుతారు.

### అన్ని అంశాలనూ ఆమోదించిన స్థాయీ సంఘం

శివప్రసాద్, ఆర్జీవీ కృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎ.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, రమణ మూర్తి, మత్స్య రాజు తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలలలో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత : కలెక్టర్

సంతృప్తి స్థాయిలో లక్ష్యసాధన అందేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు.

జిల్లాలో నాడు నేడు కింద నిర్వహిస్తున్న పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు . డిజిటల్ పరిజ్ఞానం తో కూడిన బోధన కోసం అమలు చేసిన ఐ ఎఫ్ పి స్క్రీన్స్, టివి లను త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు . జగనన్న కు చెబుదాం కింద వచ్చిన అర్జిలను వెంటనే పరిష్కరించి సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు .

ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి జిల్లా కలెక్టర్ డా.ఏ. మల్లికార్జున, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వైద్య సహాయం కోసం పేలువురికి వాసుపల్లి ఆర్థికసాయం

గరికిన అప్పన్న 45సం" కొన్ని రోజుల క్రితం గుండె బైపాస్ సర్జరీ వైస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం జరిగినప్పటికి మందుల కొరకు కొరకు చాలా డబ్బులు ఖర్చవుతున్నాయని, కుటుంబ పోషణ చాలా కష్టతరంగా ఉందని లిప్రజాదర్బార్‌లి లో వారి కుటుంబ సభ్యులు తెలియగానే వెంటనే వారి ఇంటికి వెళ్లి తన సొంత నిధుల నుండి ?.5,000/-లు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే గారు. అక్కడున్న ప్రజలందరూ ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేసారు.

ఈ సందర్భంగా ఈ రోజు ఎమ్మెల్యే గారి ద్వారా లబ్ది పొందిన వారు & వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గారికి జీవితాంతం రుణపడి ఉంటామని సీఎం జగన్ మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేసారు.

ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు 36వార్డ్ కార్పొరేటర్ మాసిపోగు మేరీ జోన్స్, 34వార్డ్ కార్పొరేటర్ తోట పద్మావతి, 30వార్డ్ కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం, 36వార్డ్ ప్రెసిడెంట్ మాసిపోగు రాజు, 30వార్డ్ ప్రెసిడెంట్ దశమంతుల మాణిక్యాల రావు, 29వార్డ్ ప్రెసిడెంట్ %à% స్టేట్ డైరెక్టర్ పీతల వాసు, 35వార్డ్ ప్రెసిడెంట్ అలుపన కనకరెడ్డి, స్టేట్ డైరెక్టర్ సనపల రవీంద్ర, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ముజేబఖాన్, లింగం శ్రీను, ఆదివిష్ణు, ముత్తాబత్తుల రమేష్, బోణి దేవా, బెహరా వెంకటరత్నం, చిన్ని, కడియం ప్రసాద్, బెవర మహేష్, కొరాడ సురేష్, కుందేటి సుధాకర్, ధనాల రాంబాబు, రమణి, బొడ్డేటి కిషోర్, అరుగుల రాజు, సురేష్, రామరాజు, వాసు, ముస్లిం నాయకులు, వైస్సార్సీపీ కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు తదితరులు హాజరయ్యారు.

### ఫార్మా ప్రేలుడు మృతుల కుటుంబాలకు 25 లక్షలు పరిహారం: అమర్నాథ్



కుటుంబాలకు రూ. 25 లక్షల రూపాయలు చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించారని ఆయన తెలియజేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి చెప్పారు. క్షతగాత్రులకు ఇంకా మెరుగైన వైద్యం కావాల్సి వస్తే ఎక్కడికైనా తరలించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని కూడా ఆయన తెలియజేశారు.

జరిగిన ఘటనపై అధికారులతో సమీక్షిస్తున్నామని ఇది ఎవరి నిర్లక్ష్యమని తెలినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అమర్నాథ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రమాదకర పరిశ్రమలపై ఎప్పటికప్పుడు సేఫ్టీ ఆడిట్ నిర్వహిస్తోందని అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని అమర్నాథ్ అన్నారు. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కేజిహెచ్ సూపరింటెండెంట్ డా. శివానంద, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం" లో 10 పిర్యాదులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో ఎనిమిది జోన్లలో ఉన్న పట్టణ ప్రణాళిక విభాగంలో పిర్యాదులు అధికంగా వస్తున్న నేపద్యంలో జివిఎంసి కమీషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ టౌన్ ప్లానింగ్ పిర్యాదుల కోసం ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా "టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం" కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడంలో భాగంగా అధికంగా పట్టణ ప్రణాళిక విభాగపు ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత ఆధ్వర్యంలో "టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం" కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ ప్రణాళిక అధికారి మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో 2వ జోన్ కు (02), 5వ జోన్ కు (04), 6వ జోన్ కు (01), 8వ జోన్ కు (03), మొత్తం 10 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అందిన ఫిర్యాదులను కమిషనర్ సూచనల మేరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి ఎనిమిది జోన్లలో ఎలాంటి అనధికార నిర్మాణాలు జరుగుతున్నా, నిబంధనలు ఉల్లంఘించి భవనాలు నిర్మించినా, భవన నిర్మాణ వ్యర్థాలపై, టౌన్ ప్లానింగ్ విభాగంపై ఎలాంటి పిర్యాదుల గురించి తెలియ జేయాలన్నా, జివిఎంసిలో ఉన్న టోల్ ఫ్రీ ఫోన్ నంబర్: 180042500009కు ఫోన్ చేసి నేరుగా తమ సమస్యను తెలియజేయవచ్చు మరియు జివిఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "వాట్సాప్ నంబర్: 8187897569" కు వారి యొక్క మొబైల్ నుండి తమ పిర్యాదులను పూర్తి వివరములతో అనగా పేరు, డోర్ నెంబర్, వార్డ్ నెంబర్, చిరునామా మరియు సమస్య యొక్క వివరములను వాట్సాప్ పంపిన యెడల వాటిని సంబందిత జోన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ ద్వారా పై అధికారులకు నివేదించి, ఆ సమస్య పై సత్వర చర్యలు చేపడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిసిపి నరేంద్ర రెడ్డి, ఎసిపి లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ విద్యకు అభ్యర్థులెక్కడ..?



**విజయనగరం:** ఉపాధ్యాయ అర్హత కోర్సులైన బీఎడ్, డీఎల్ఈడీలకు అభ్యర్థులు కరవయ్యారు. ఉమ్మడి జిల్లాలో రానురానూ వీరి సంఖ్య తగ్గుతోంది. 2023-24 విద్యా సంవత్సరంలో సీట్ల సంఖ్యతో పోల్చితే 11 శాతమే పోటీ పడ్డారు. ఫలితంగా ఆయా కోర్సుల్లో ఈ ఏడాది ప్రవేశాలు ప్రశ్నార్థకమయ్యాయి.

విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు కలిపి 73 కళాశాలలు (బీఈడీ-28, డీఎల్ఈడీ-45) ఉన్నాయి. మొత్తం 6,350 సీట్లు అందుబాటులో ఉండగా ఈ ఏడాది 668 మంది మాత్రమే ప్రవేశ పరీక్ష రాశారు. ఈ కారణంగా ఒక్కొక్క కళాశాల మూతపడుతోంది. కొన్ని యాజమాన్య కోటాలో ప్రవేశాలపై ఆధారపడుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ యాజమాన్యంలో ఒకటి, ప్రైవేటులో 45 డైట్ కళాశాలలున్నాయి. 2021-22 నుంచి ప్రైవేటులో ప్రవేశాలు నిలిచిపోయాయి. ఈక్రమంలో కొందరు యజమానులు స్వచ్ఛందంగా కళాశాలల మూసివేతకు ప్రభుత్వానికి లేఖలు రాసినట్లు తెలుస్తోంది.

**తప్పని నిరాశ**

పాఠశాలల విలీనంతో ఇప్పటికే కొన్ని పోస్టులు రద్దయ్యాయి. హేతుబద్ధీకరణ చర్యలతో ఖాళీల సంఖ్య భారీగా తగ్గింది. కొన్నిచోట్ల ఖాళీలున్నా.. అవరోహణ క్రమంలో సర్దుబాటు చేసినట్లు చెబుతున్నారు. ఉపాధ్యాయుల అనుమతితో మిగులు పోస్టులను అవసరమైన సబ్జెక్టులకు మళ్లించి (కన్వర్షన్) కేటాయింపులు చేయడంతో డీఎస్సీకి ఖాళీలు లేకుండా పోయాయి.

**డీఎస్సీ లేకపోవడమే..**

ప్రధానంగా డీఎస్సీ ప్రకటన లేకపోవడంతో ప్రవేశాలకు అభ్యర్థులు నిరాసక్తత చూపుతున్నారు. ఈ ప్రభుత్వంలో ఒక్క ప్రకటన కూడా వెలువడలేదు. తెదేపా ప్రభుత్వ హయాంలో 2018లో పోస్టుల మంజూరుకు చర్యలు చేపట్టినా.. న్యాయపరమైన సమస్యలతో నియామకాల్లో జాప్యం జరుగుతోంది. ఈ క్రమంలో ఇటీవల 1998, 2008 డీఎస్సీల్లో నష్టపోయిన 589 మందికి ఎంటీఎస్ విధానంలో అవకాశం కల్పించారు.

**కొత్తవారేరీ?**

2008కి ముందు బీఈడీ వారికి ఎస్జీటీతో పాటు సహాయక పోస్టులకు పోటీపడే అవకాశముండేది. ఆ ఏడాది డీఎస్సీలో ఎస్జీటీ పోస్టులను డీఎల్ఈడీ (డిప్లమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్) వారికి 30 శాతం కోటాను అమల్లోకి తెచ్చారు. తర్వాత వందశాతం కేటాయిస్తూ వచ్చారు. ఈక్రమంలో చాలామంది న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో 2018 డీఎస్సీ నుంచే బీఈడీలకు రెండు పోస్టులకు అనుమతిస్తున్నారు. ఇప్పటికే బీఈడీ పూర్తి చేసిన అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో ఉండడం, ఉన్న వారికే పోస్టులు తీయకపోవడం, పాఠశాలల విలీనంతో ఎస్జీటీ పోస్టులు రద్దు కావడంతో కొత్తవారు కోర్సులో చేరడం లేదు.

# గోపాలపురంలో బస్సును ఢీకొన్న లారీ



**గోపాలపురం:** డ్రైవర్ నిద్రమత్తు, నిర్లక్ష్యంతో అతివేగంగా వస్తున్న లారీ ఎదురుగా వస్తున్న బస్సును ఢీ కొట్టింది. దీంతో ఏడుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన గోపాలపురంలో గురువారం ఉదయం జరిగింది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. తెలంగాణలోని నాగర్‌కర్నూలు డిపోకు చెందిన సూపర్‌లగ్జరీ ఆర్టీసీ బస్సు బుధవారం రాత్రి హైదరాబాదు నుంచి 45 మందితో రాజమహేంద్రవరం బయలుదేరింది. గురువారం ఉదయం 5.30 గంటల సమయంలో గోపాలపురం దుర్గమ్మ ఆలయం వద్దకు వస్తున్న లారీని తప్పించే క్రమంలో బస్సుడ్రైవర్ ఓ పక్కకు తిప్పాడు. ఇంతలో లారీ.. బస్సును మరోవైపు బలంగా ఢీకొంది. ఈ క్రమంలో బస్సు రోడ్డుపక్కన విద్యుత్తు నియంత్రిక దిమ్మెను ఢీకొట్టి నిలిచిపోయింది. ఆ సమయంలో బస్సులో 12 మంది ఉండగా ఏడుగురికి గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ రాముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. బస్సు ఢీకొనడంతో విద్యుత్తు నియంత్రిక, దిమ్మె విరిగిపోయాయి. తీగలు తెగిపోవడంతో సరఫరా నిలిచి పెను ప్రమాదం తప్పింది. కాకినాడ జిల్లాకు చెందిన పాపపుష్ప అనే వృద్ధురాలికి తీవ్ర గాయాలు కావడంతో 108లో రాజమహేంద్రవరం తరలించారు. యు.సత్యనారాయణ (సీతానగరం), నిఖిల్(వేములూరు), నిషిక చైత్రి(సిక్కం)కి చికిత్స అందించి ఇంటికి పంపించారు. వెంకటేష్(తుని), వెంకట్రావు, పుష్ప (రాజమహేంద్రవరం)కు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం తరలించారు.

# విశాఖపట్నం-రాయగడ లైన్‌లో ఇంటర్ జోనల్ సేఫ్టీ ఆడిట్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈస్ట్ సెంట్రల్ రైల్వే, హాజీపూర్ నుండి ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ ఆఫీసర్ కమ్ ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ శ్రీ శివ కుమార్ ప్రసాద్ నేతృత్వంలోని ప్రత్యేక సేఫ్టీ ఆడిట్ బృందం విశాఖపట్నం-రాయగడ సెక్షన్‌లోని ప్రధాన స్టేషన్లు మరియు లెవెల్ క్రాసింగ్‌లలో భద్రతా అంశాలను తనిఖీ చేసింది.

రైళ్ల సురక్షిత నిర్వహణ కోసం అన్ని నియమాలు మరియు మార్గదర్శకాల అమలును నిర్ధారించడానికి రైల్వే అధికారుల మల్టీ-డిసిప్లినరీ బృందం ద్వారా ఇంటర్ జోనల్ సేఫ్టీ ఆడిట్‌లు క్రమం తప్పకుండా నిర్వహించబడుతున్నాయి.

సేఫ్టీ ఆడిట్ బృందం విశాఖపట్నంలోని ఓర్ ఎక్స్ఛేంజ్ యార్డ్ (ఫ్రైట్ డిపో), డీజిల్ లోకో షెడ్ (ఆగ్మెంటెడ్ పోర్షన్)లను తనిఖీ చేసింది. అనంతరం సేఫ్టీ ఆడిట్ బృందం విశాఖపట్నం-రాయగడ సెక్షన్ మధ్య వంతెనలు, లెవెల్ క్రాసింగ్‌లు, వంపులు, పాయింట్లు, క్రాసింగ్‌లను పరిశీలించింది. రాయగడ స్టేషన్‌లోని రన్నింగ్ రూమ్, సిబ్బంది లాబీ, ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్‌లను బృందం పరిశీలించింది. ADRM (ఆపరేషన్స్) శ్రీ మనోజ్ కుమార్ సాహూ ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ ఆఫీసర్ & PCCM శివ కుమార్ ప్రసాద్‌తో కూడిన సేఫ్టీ టీమ్‌తో పాటుబీ చీఫ్ ట్రాక్ ఇంజనీర్, శ్రీ ముఖేష్ కుమార్‌బీ చీఫ్ రోలింగ్ స్టాక్ ఇంజనీర్, శ్రీ రవీష్ కుమార్‌బీ చీఫ్ సిగ్నల్ ఇంజనీర్, RL యాదవ్ చీఫ్ ఎలక్ట్రికల్ డిస్ట్రిబ్యూషన్ ఇంజనీర్ RP భారతి మరియు మోహ్నిష్ బ్రహ్మం, సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ ఆఫీసర్, వాల్టెయిర్ డివిజన్ మరియు ఇతర శాఖ అధికారులు.

**పంచాంగం**

శనివారం 01-07-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మరుతువు
ఆషాఢ మాసం

తిథి : శు. త్రయోదశి రా. 08.44
నక్షత్రం : అనూరాధ ప. 01.13
వర్జ్యం : సా. 06.40 ల 08.13

## గ్రీన్‌ఛానల్ ద్వారా కాకినాడ నుండి 2 గంటల్లో విశాఖకు కిడ్నీ

**కాకినాడ:** జీవన్మృతి చెందిన ఓ మహిళ మూత్రపిండాన్ని గ్రీన్‌ఛానల్ ద్వారా కాకినాడ నుంచి విశాఖపట్నం తరలించి ఓ వ్యక్తికి అత్యవసరంగా అమర్చిన సంఘటనిది. గురువారం కాకినాడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదడులో రక్తం గడ్డకట్టడంతో మూడు రోజుల క్రితం ఓ మహిళ(50)ను కాకినాడ అపోలో ఆసుపత్రిలో కుటుంబ సభ్యులు చేర్చారు. గురువారం ఉదయం 8.30 గంటలకు ఆమె జీవన్మృతి (బ్రెయిన్ డెడ్) చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కుటుంబ సభ్యులు ఆమె రెండు మూత్రపిండాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. వెంటనే ఒక మూత్రపిండాన్ని అదే ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న 40ఏళ్ల వ్యక్తికి అమర్చారు. మరొకదానిని పోలీసుల సాయంతో గ్రీన్‌ఛానల్ మార్గంలో విశాఖ తరలించి అక్కడి కిమ్స్ ఆసుపత్రిలో ఉన్న మరో వ్యక్తికి అమర్చారు. కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, అధికారులు పర్యవేక్షించారు. ఉదయం 11.45 గంటలకు బయలుదేరిన అంబులెన్స్ మధ్యాహ్నం 1.45 గంటలకు విశాఖ వెళ్లింది. 155 కిలోమీటర్ల దూరాన్ని రెండు గంటల్లోనే చేరుకుంది. కిడ్నీల మార్పిడికి సంబంధించి చేసిన రెండు శస్త్రచికిత్సలు విజయవంతమయ్యాయి.

## చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లు పెంపు

**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఎంపిక చేసిన పలు చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను స్వల్పంగా పెంచింది. జులై - సెప్టెంబర్ త్రైమాసికానికి 0.3 శాతం మేర పెంచుతున్నట్టు శుక్రవారం ప్రకటించింది. 5 ఏళ్ల రిక్కరింగ్ డిపాజిట్లపై అత్యధికంగా 0.3 శాతం మేర పెంచుతున్నట్టు ఆర్థికమంత్రిత్వశాఖ ప్రకటించింది. దీంతో రిక్కరింగ్ డిపాజిట్ కలిగివున్నవారు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 6.5 శాతం వడ్డీని పొందుతారని నోటిఫికేషన్‌లో పేర్కొంది.

తాజా సవరణతో పోస్టాఫీస్ 1 ఏడాది టర్మ్ డిపాజిట్‌పై వడ్డీ రేటు 0.1 శాతం పెరిగి 6.9 శాతానికి చేరింది. ఇక రెండేళ్ల టర్మ్ డిపాజిట్‌పై వడ్డీ రేటు 6.9 శాతం నుంచి 7 శాతానికి పెరిగింది. అయితే మూడేళ్లు, ఐదేళ్ల టర్మ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను 7 శాతం, 7.5 శాతం చొప్పున యథావిధిగా కొనసాగిస్తున్నట్టు ఆర్థికశాఖ తెలిపింది. ఆదరణ ఎక్కువగా ఉండే పీపీఎఫ్, సేవింగ్స్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు కూడా ఏ మార్పూ లేకుండా 7.1 శాతం, 4 శాతం చొప్పున కొనసాగుతాయని తెలిపింది.

ఎన్ఎస్‌సీ (నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్) వడ్డీ రేటును కూడా మార్పు చేయకుండా 7.7 శాతంగా కొనసాగిస్తున్న నోటిఫికేషన్‌లో వివరించింది. ఇక సుకన్య సమృద్ధి యోజన పథకంపై వడ్డీ రేటు కూడా యథాతథంగా 8 శాతం కొనసాగనుంది. సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (8.2 శాతం), కిసాన్ వికాస్ పాత్ర (7.5 శాతం), మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ (7.4 శాతం) కూడా ఎలాంటి మార్పులేదు. కాగా కేంద్రం ప్రభుత్వం ప్రతి మూడు నెలలకోసారి చిన్న పొదుపు పథకాల వడ్డీ రేట్లపై సమీక్ష, సవరణ చేపడుతుంటుంది. వడ్డీ రేట్లకు అనుగుణంగా మార్పులు చేస్తుంటుంది. ప్రస్తుతం సవరించిన వడ్డీ రేట్లు జులై 1 నుంచి అమల్లోకి వస్తాయి.

## శ్వేతా చౌదరి, చంద్రబాబులపై విరుచుకుపడ్డ వాసిరెడ్డి

అమరావతిలోని సచివాలయం పబ్లిసిటీ సెల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి వాసిరెడ్డి పద్మ పాల్గొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబుపై విమర్శనాస్త్రాలు సంధించారు. మహిళలపై పైశాచికత్వానికి పరాకాష్ఠగా పోస్టులు, ట్రోలింగులతో రెచ్చిపోతున్న వారికి చంద్రబాబు మద్దతు ఇస్తున్నారని మండిపడ్డారు.

శ్వేతా చౌదరి అనే మహిళ స్వాతి రెడ్డి పేరుతో సీఎం జగన్ కుటుంబ మహిళలపై భరించలేని, చెప్పలేని పోస్టింగులు పెట్టారని, ట్రోల్ చేశారని ఆరోపించారు. ఆమె ఉండేది ఆధునిక దేశం యూకేలో... బుద్ధి మాత్రం పాతాళంలో... అని విమర్శించారు. ఇలాంటి వ్యక్తులకు చంద్రబాబు దన్నుగా నిలుస్తున్నారని వాసిరెడ్డి పద్మ ఆగ్రహం వ్యక్తం చేశారు.

"ఇలాంటి జుగుప్సాకర యుద్ధాలకు కాలు దువ్వే వారిని చంద్రబాబు సమర్థించటం ఎటువంటి సంకేతాలను ఇస్తుంది? శ్వేతా చౌదరి పెట్టిన సోషల్ మీడియా పోస్టులకు గడ్డి పెట్టవలసింది పోయి ప్రోత్సహించడం ఏమిటని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైగా మహిళా కమిషన్ కూడా ఆమెకు మద్దతు పలకాలట...... చివరకు ఏం జరిగింది..? ఆమె అదే సోషల్ మీడియా బాధితురాలిగా మారింది" అని వాసిరెడ్డి పద్మ వివరించారు.

మహిళలపై హీనాతి హీనమైన పోస్టులు పెట్టినప్పుడు వాటిపై కఠిన చర్యలు ఉండాలని డిమాండ్ చేశారు. "సోషల్ మీడియా పోస్టులపై అరెస్టులు ఉండరాదని న్యాయస్థానాలు చెబుతున్నాయని పోలీసులు అంటున్నారు. చట్టపరమైన చర్యలు లేకపోవడంతో ఇరువైపులా మోహరించి దారుణమైన పోస్టులతో యుద్ధాలు చేస్తున్నారు. కానీ బలవుతోంది మహిళలే.

'ల'కారాలు, 'ము'కారాల తిట్లు, అక్రమ సంబంధాల గాలి కథలు, నీచమైన ట్రోలింగ్ లు ఇవి ప్రమాదకరమైన నేరాలు కావా...? వ్యక్తిత్వ హననం హత్య కంటే దారుణంగా మారినప్పుడు చట్టాలకు పదును పెట్టలేమా...? అదుపు తప్పుతున్న సోషల్ మీడియాను కట్టడి చేయలేమా...? దీనిపై అందరం మాట్లాడదాం.

విశాఖ సమాచారమ్
శనివారం 01-07-2023

## పరిశ్రమలలో వరుస ప్రమాదాలు

ఇటీవల కాలంలో ఉమ్మడి జిల్లాలలోని పరిశ్రమలలో తరచుగా ప్రమాదాలు సంభవించి పదుల సంఖ్యలో కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. పరిశ్రమల యాజమాన్యాలు ఈ ప్రమాదాల కారణంగా తీవ్రంగా నష్టపోతుండగా ఫ్యాక్టరీల నిర్వహణ మరియు భద్రత విషయంలో ఆందోళన పెరుగుతోంది. పరిశ్రమలు కావాలని, వాటిద్వారా ఉద్యోగాలు రావాలని మనమే కోరుకుంటున్నాము. పరిశ్రమలపట్ల ఆసక్తి, అవగాహన గలవారు, పారిశ్రామికరంగంలో అనుభవజ్ఞులు కొత్త ప్రదేశాలలో పరిశ్రమలు స్థాపిస్తున్నారు. అయితే వీటి నిర్వహణ లోపాలు, భద్రతాపరమైన విషయాలలో ప్రభుత్వ అధికారులు బాధ్యతాయుతంగా ప్రవర్తించడం లేదని ఈ ప్రమాదాలు తెలియజేస్తున్నాయి.

పరిశ్రమల యజమానులు భద్రత విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటారు. ఒక భద్రతా విభాగాన్ని కూడా నిర్వహిస్తూ ఉంటారు. ఈ విభాగం నిరంతరం ఆయా పరిశ్రమలలోని ప్రమాదకర ప్రదేశాలు, రసాయనాలు మరియు వాయువుల నిల్వలు వంటివాటిని అప్రమత్తంగా పర్యవేక్షిస్తూ ఉండాలి. కర్మాగారం నిర్వహణలో యంత్రముల యందలి పరికరములు వదులైనా, బిగిసిపోయినా, పాడైపోయినా వాటిని కూడా తక్షణం సరిచేయించే బాధ్యతను భద్రతావిభాగం నిర్వర్తిస్తుంది. అగ్ని ప్రమాదాలు సంభవించడానికి అవకాశం ఉన్న అన్ని ప్రదేశాలను ఈ విభాగం అప్రమత్తంగా కాపలా కాస్తుంది. ప్రమాదాలను ముందే ఊహించి మాక్ డ్రిల్ వంటి రిహార్సల్స్ కూడా నిర్వహిస్తారు. అంచనాల ప్రకారం అగ్నిమాపక యంత్రాలు, రసాయనాలు నిల్వజేసి వాటిని ఎప్పటికప్పుడు వినియోగానుకూలంగా ఉన్నాయో లేవో పరిశీలిస్తారు.

సాధారణంగా పరిశ్రమలలో ఒత్తిడి కారణంగా స్వల్పప్రమాదాలు సంభవిస్తూ ఉంటాయి. వీటిని భద్రతా విభాగం ఎప్పటికప్పుడు సరిచేస్తూ ఉంటుంది. యాజమాన్యాలు భద్రతా విభాగం యొక్క సూచనలను పాటించడంలో నిర్లక్ష్యం వహించినా, వారు చెప్పిన విభాగాలను మరమ్మత్తు చేయించకపోయినా, భద్రతా సిబ్బందిని తగ్గించి వారి వేతనాలు ఆదా చేద్దామనుకున్నా ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో బాటు కార్మికులు కూడా భారీ మూల్యం చెల్లించుకోవలసివస్తూఉంటుంది.

పరిశ్రమలలో వివిధ రసాయనాలను ప్రమాదకర వాయువులను సరియైన భద్రతా ప్రమాణాలతో నిల్వ చేయలేకపోతే ప్రమాదాలను ఆహ్వానించినట్లే. పరిశ్రమల యాజమాన్యాలు ఎక్కడో ఉన్నప్పటికీ స్థానికంగా ఉన్న తమతమ అధికారులతో నిరంతరం సమీక్షలు జరుపుతూ భద్రతా ప్రమాణాలు, ఉత్పత్తి, ఇతర వ్యవహారాలను పర్యవేక్షిస్తూ ఉంటారు. అలా చేయకుండా స్థానిక అధికారులు చెప్పిన విషయాలను నిర్లక్ష్యం చేస్తున్న కారణంగానే హిందూస్థాన్ పాలిమర్స్‌లో ప్రమాదకర వాయువులు బయటకు వచ్చి పరిసర ప్రాంతాల ప్రజలకు తీరని నష్టం కల్గించిన సంఘటన ఇంకా కళ్లముందే ఉంది. అచ్యుతాపురం సెజ్‌లో ఏటా కనీసం పదివరకు చెప్పుకోదగిన ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇటీవల అక్కడి విత్తన గోదాములలో ప్రమాదకర వాయువులు వెలువడిన ఆందోళన ఇంకా విచారణ స్థితిలోనే ఉంది. పరిశ్రమలు తగిన భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నాయో లేదో సరిచూసేందుకు ఫ్యాక్టరీల విభాగం ప్రభుత్వం తరపున పర్యవేక్షిస్తూ ఉంటుంది. అగ్నిమాపక అధికారులు కూడా ఈ కార్యక్రమంలో తమవంతు పాత్ర పోషిస్తారు. కానీ ఈ విభాగాలలో పనికితగినంతమంది అధికారులు, సాంకేతిక నిపుణులు నియమించబడటం లేదని, సిబ్బంది కొరత తమను వేధిస్తోందని అధికారులు ప్రభుత్వానికి పదేపదే విన్నవిస్తున్నప్పటికీ ఫలితం శూన్యం. ప్రభుత్వ ఉన్నతాధికారులు ఫ్యాక్టరీలు మరియు అగ్నిమాపక విభాగాలలో భారీ స్థాయిలో ఉద్యోగులను, అధికారులను, సాంకేతిక నిపుణులను నియమించవలసి ఉంది. వీరు లంచాలకు కక్కుర్తి పడకుండా తాము గమనించిన లోపాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి, జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేస్తూ ఉంటే తగినంత భద్రతా లభిస్తూ ఉంటుంది.

స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు కూడా తమ ప్రాంతంలో ఉన్న పరిశ్రమల పట్ల అవగాహన కలిగి ఉండాలి. ఆయా పరిశ్రమలయందలి అధికారులతో నిరంతర సంబంధాలు నిర్వహిస్తూ ప్రమాదరహిత వాతావరణం నెలకొనేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఫ్యాక్టరీల అధికారులు, అగ్నిమాపక అధికారులు పరిశీలన జరిపేటప్పుడు తాము కూడా ఆయా కార్యక్రమాలలో పాల్గొని పరిశ్రమల భద్రత విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారో లేదో పరీక్షించి ఆయా పరిశ్రమల కారణంగా కార్మికులుగాని, స్థానికప్రజలుగాని ప్రమాదాలకు గురికాకుండా కాపాడాలి.

# యువజనోత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులు



**విజయనగరం:** వివిధ రంగాల్లో విద్యార్థుల నైపుణ్యాల ప్రదర్శనతో నగరంలోని ఎం.ఆర్.ఎడ్యుకేషన్ కళాశాలలో శుక్రవారం యువ ఉత్సవం ఉత్సాహ భరితంగా జరిగింది. కేంద్ర ప్రభుత్వ యువజన సర్వీసులు క్రీడా మంత్రిత్వశాఖ పరిధిలోని నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నగరంలో శుక్రవారం జరిగిన జిల్లా స్థాయి యువ ఉత్సవ్-2023లో పలు అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించి నగదు బహుమతులు అందజేశారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అనే అంశంపై వక్తృత్వం, చిత్రలేఖనం, పద్యరచన, ఫోటోగ్రఫీ, సంప్రదాయ, జానపదనృత్యం తదితర ఐదు అంశాల్లో పోటీలు నిర్వహించారు. వక్తృత్వం, సంప్రదాయ నృత్యం అంశాల్లో మొదటి బహుమతి కింద రూ.5,000, ద్వితీయ బహుమతిగా రూ.2,500, మూడో బహుమతిగా రూ.1250 అందజేశారు. ఫోటోగ్రఫీ, చిత్రలేఖనం, పద్యరచన పోటీల్లో విజేతలకు రూ.1000, రూ.750, రూ.500 వంతున బహుమతులు అందజేశారు. ఉదయం నుంచి ఈ అంశాల్లో పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా జెడ్పీ ఛైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాలు వెలికితీసేందుకు యువజన ఉత్సవాలు, పోటీలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. యువతకు సంబంధించిన కార్యక్రమాల నిర్వహణకు జిల్లాపరిషత్ నుంచి పూర్తి తోడ్పాటు అందిస్తామన్నారు. యువత ఉన్నత స్థానాలకు చేరుకోవడమే లక్ష్యంగా చేపట్టే కార్యక్రమాలకు సహకరిస్తామని చెప్పారు. ఇప్పటికే జిల్లాలో జరుగుతున్న అగ్నివీర్ ఎంపికకు హాజరయ్యే యువతకు శిక్షణ ఇచ్చి సన్నద్ధం చేసేందుకు జెడ్పీ నిధులు అందజేస్తున్నామని చెప్పారు.

జిల్లా యువజన అధికారి కె.వెంకట్ ఉజ్జ్వల్, ఎం.ఆర్.కళాశాల ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎన్.రాజు, సెట్విజ్ సిఇఓ రాంగోపాల్, డి.ఐ.పి.ఆర్.ఓ. డి.రమేష్, ఎన్.వై.కె. ఏ.ఓ. పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.గోవిందరావు, జిల్లా ఉపాధి అధికారి డి.అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు. డ్యాన్స్ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా రాధికారాణి వ్యవహరించారు.

పెయింటింగ్ పోటీల్లో డి.భీష్మ, జి.పవిత్ర, జి.పుష్పలత మొదటి మూడు స్థానాలు సాధించారు.

పద్యరచనలో ఇ.కావ్య, డి.సృజన, యు.చైతన్య, మొబైల్ ఫోటోగ్రఫీలో బి.శివ, యు.కృష్ణవంశీ, వై.పవన్ కుమార్, వక్తృత్వంలో ఏ.అర్షసాయి, టి.శ్వేత, ఆర్.రజిత డ్యాన్స్ పోటీల్లో తన్మయి గ్రూప్, ప్రశాంతి టీమ్, లిఖిత గ్రూప్ మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి.

# ప్రజలకు కరెంట్ షాక్ ఇస్తున్న జగన్ సర్కార్...



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీల అదనపు భారాలను రద్దు చేయాలని, విద్యుత్ స్మార్ట్ మీటర్లు అమర్చడాన్ని వ్యతిరేకిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో కాకినాడ కుళాయి చెరువు వద్ద ఎలక్ట్రికల్ డి.ఇ. కార్యాలయం ముందు శుక్రవారం ఉదయం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.

వివిధ రూపాల్లో పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, ప్రజలపై భారాలు వేయొద్దని ధర్నాలో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ... విద్యుత్ భారాలతో పేద, మధ్య తరగతి ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. స్మార్ట్ మీటర్లు ఎవరిని ఉద్ధరించడానికి పెడుతున్నారని ప్రశ్నించారు. అదానీ, షిర్డీ సాయి కంపెనీలు కోసం ప్రజలను దోచుకుంటారా అని ప్రశ్నించారు. వ్యవసాయానికి కూడా మీటర్లు పెట్టి ఉచిత విద్యుత్ రద్దు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. మీటర్లు పెట్టడం, ప్రభుత్వం డబ్బులు చెల్లించడం ఎందుకని వారు ప్రశ్నించారు. ప్రజలపై భారాలు వేసి, కార్పోరేట్లకు లాభాలు తెచ్చిపెట్టే మోడీ, జగన్ ల దొంగ నాటకాలను ప్రజలు గమనించాలని కోరారు. ఈ నిర్ణయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని కోరారు. లేదంటే భవిష్యత్తులో 2000 సంవత్సర విద్యుత్ ఉద్యమ తరహాలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజలపై పది వేల కోట్లు విద్యుత్ భారాల రూపంలో మోపారని తెలిపారు. గతంలో ఎవ్వరూ ఇంత దుర్మార్గంగా భారాలు మోపలేదని ఆగ్రహించారు. సర్దుబాటు ఛార్జీలు, విద్యుత్ సుంకం, ట్రూ అప్ ఛార్జీలతో ట్రిబుల్ షాక్ ఇచ్చారని తెలిపారు. ఇలాంటి భారాలు వేసిన గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. పది వేల కోట్ల భారాలు వేస్తున్న జగన్ ను ప్రజలు ఇరవై యేళ్లు ఇంట్లో కూర్చో పెడతారని హెచ్చరించారు. మోడీ చెప్పు చేతల్లోనే జగన్ పాలన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మోడీ మాయలో జగన్ తన గొయ్యి తానే తవ్వుకుంటున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో ఈ విద్యుత్ షాక్ లతో జగన్ ఇంటికి వెళ్లడం ఖాయమని అన్నారు. గతంలో బాదుడే బాదుడు అన్న జగన్ అసలు బాదుడు ప్రజలకు చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. విద్యుత్ బిల్లు చూస్తే ప్రజల గుండె ఆగిపోయే పరిస్థితి ఉందని అన్నారు. ప్రజలపై భారాలు మోపుతున్నందుకే జగన్ కు కేంద్రం పరిమితికి మించి అప్పులు ఇస్తున్నారని తెలిపారు. తాజాగా 9,574 కోట్లు అదనపు అప్పుకు అనుమతి ఇచ్చారని తెలిపారు. కేంద్రం ఆదేశాలను తు.చ తప్పకుండా జగన్మోహన్ పాటిస్తున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం తెచ్చే విషమ షరతులను జగన్ ఆచరిస్తున్నారని అన్నారు. విద్యుత్, చెత్త, ఇంటి పన్ను భారాలపై వామపక్ష పార్టీలు పోరాటం చేస్తూనే ఉంటాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం రాజశేఖర్, సిపిఎం జిల్లా నాయకులు దువ్వ శేషబాబ్జి,

సిపిఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సిపిఐ ఎం.ఎల్. లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏనుగుపాటి అర్జునరావు, సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు జే వెంకటేశ్వర్లు, ఆర్.పి.ఐ. రాష్ట్ర నాయకులు ఎ.రామేశ్వరరావు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పలివెల వీరబాబు, సిహెచ్. రమణి, కె.సత్తిరాజు, సిహెచ్. రాజ్ కుమార్, కె.వీరబాబు, సిహెచ్. పద్మ, మలకా రమణ,మేడిశెట్టి రమణ, అజయ్ కుమార్, రాజేంద్రప్రసాద్, ఎం.జి.సూరిబాబు,

సిపిఐ నాయకులు తోకల ప్రసాద్, పి.ఎస్.నారాయణ, పెదిరెడ్ల సత్యనారాయణ,

లిబరేషన్ నాయకులు గొడుగు సత్యనారాయణ, సిహెచ్.నాగేశ్వరరావు, ఎం.లచ్చిబాబు, న్యూ డెమోక్రసీ నాయకులు ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

## రివాల్వర్‌తో సచివాలయ ఉద్యోగి హల్‌చల్..!



**ప్రకాశం జిల్లా:** వివాహిత పట్ల గ్రామ సచివాలయ ఉద్యోగి అసభ్యంగా ప్రవర్తించాడు. బాధిత మహిళ కుటుంబ సభ్యులు ప్రశ్నించడంతో రివాల్వర్‌తో బెదిరింపులకుదిగి.. ఆమె ఇంటి వద్ద హల్‌చల్ చేశాడు. దీంతో గ్రామస్థులు అతన్ని పట్టుకుని బంధించి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ షాకింగ్ ఘటన ప్రకాశం జిల్లాలో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. కొమరోలు ఎస్ఐ ఎ.సుబ్బరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా కొమరోలు మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన మాజీ సైనికోద్యోగి పాలుగుళ్ల మోహన్‌రెడ్డి పదవీవిరమణ పొందాడు. ప్రస్తుతం రాజుపాలెం సచివాలయంలో పశు సంవర్ధక సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో ఓ వివాహిత తన భర్తతో విభేదాలు కారణంగా గత కొంతకాలంగా విడిగా ఉంటున్నారు. దీంతో మోహన్‌రెడ్డి ఆమెతో పరిచయం పెంచుకుని చనువుగా ఉండేవాడు. ఐతే ఇటీవల భార్యభర్తలిరువురూ కలిసి పోయారు. దీంతో ఆమె మోహన్‌రెడ్డితో మాట్లాడటం తగ్గించింది. దీంతో వివాహిత ఫోన్ కు అసభ్యకర మెసేజ్‌లు చేయడంతో ఆమె కుటుంబసభ్యులు దీనిపై మోహన్ రెడ్డి ప్రశ్నించారు. కక్ష పెంచుకున్న మోహన్‌రెడ్డి తన లైసెన్స్ రివాల్వర్‌తో బుధవారం అర్ధరాత్రి వివాహిత ఇంటి వద్దకు వెళ్లి హల్‌చల్ చేశాడు. గ్రామస్థులు అతడ్ని స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పోలీసులు మోహన్‌రెడ్డిని అదుపులోకి తీసుకొని రివాల్వర్‌ను స్వాధీనం చేసుకున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## శ్రీ జగన్నాథ స్వామి ఆలయ హుండీ ఆదాయం మూడు లక్షల 77వేలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీ సుభద్ర బలబద్ర సమేత జగన్నాథ స్వామి వారి దేవస్థానం, నవరాత్రి ఉత్సవంలో భాగంగా శుక్రవారం ఆలయ మండపంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. భక్తులు హుండీ ద్వారా 3 లక్షల 77 వేల 113 ఆదాయం వచ్చింది.ఈ కార్యక్రమంలో 81వ వార్డు ఇంచార్జ్ పీలా రాంబాబు, ఆలయ ఈవో కీర్తి ఆదినారాయణ, ఆలయ మాజీ ఛైర్మన్ దాడి ఈశ్వరరావు, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు

# జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తక్షణం పరిష్కరించండి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జీవీఎంసీ జోన్ పరిధిలో ఉన్న అనేక సమస్యలను తక్షణ పరిష్కరించాలని వైసీపీ అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ జీవీఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. శుక్రవారం స్థానిక జీవీఎంసీ కార్యాలయం వద్ద జీవీఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ అనకాపల్లి మున్సిపాలిటీ సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండవ పురాతన మున్సిపాలిటీ అని, అప్పటికి ఎన్నికైన మున్సిపల్ కౌన్సిల్‌ల హయాంలో సుపరిపాలన ఉండేదని. అనకాపల్లి మునిసిపాలిటీ పరిధిలోని మరిన్ని అభివృద్ధి పనుల కోసం చాలా ఆశలతో భారీ నిధుల అంచనాతో అనకాపల్లి మున్సిపాలిటీని గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని అనకాపల్లి ప్రజలు ఏకగ్రీవంగా మున్సిపల్ కౌన్సిల్ ద్వారా తీర్మానించారు.

అయితే దురదృష్టవశాత్తు జివిఎంసిలో విలీనమైన తర్వాత అనకాపల్లి పట్టణాన్ని జివిఎంసి అధికారులు పూర్తిగా విస్మరించడంతో పాటు అనకాపల్లిలోని ప్రజలను ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణించడం శోచనీయం. వైజాగ్ నగరాన్ని లంకెలపాలెం వరకు మాత్రమే అభివృద్ధి చేయడానికి ప్రాధాన్యత ఇవ్వబడింది తప్ప అభివృద్ధి పరంగా అనకాపల్లి అభివృద్ధిని జివిఎంసిలో భాగంగా పరిగణించడం లేదు. ఆస్తి పన్ను తో సహా అన్ని పనులను అన్ని మార్గాల ద్వారా ప్రజల నుండి ఆదాయాన్ని సేకరించేందుకు మాత్రము అనకాపల్లిని జివిఎంసి కింద పరిగణనలోకి తీసుకుంటున్నారు. జీవీఎంసీ అనకాపల్లి అభివృధ్ధి పట్లశ్రద్ధ చూపడం లేదన్నారు. పట్టణానికి ఆరు నెలల నుంచి కొత్త వీధి దీపాలు మంజూరు చేయలేదు. ఆరు నెలల క్రితం కొత్తగా 32 హైమాస్ట్ స్తంభాలను ఏర్పాటు చేసినప్పటికి ఇప్పటి వరకు ఆ స్తంభాలకు లైట్లు వేయలేదు. దీంతో రాత్రి సమయంలో రోడ్లపైకి వెళ్లేందుకు ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వీధి దీపాల పునరుద్ధరణ తక్షణమే చేయాలని కోరారు. నిరంతరాయమైన తాగునీటిని



అందించాలన్నారు. 20 ఏళ్ల క్రితం వేసిన పైపులైన్లు తుప్పు పెట్టి నీటి సరఫరా ప్రజలకు సక్రమంగా జరగడం లేదన్నారుఇప్పటికే అనేక తాగునీటి మినీ ట్యాంకులు, బోర్లు, మోటార్లు మరమ్మతులకు గురికావాల్సి ఉండగా 8 నెలల నుంచి మరమ్మత్తులు చేయకుండా పెండింగ్‌లో ఉన్నాయి. అనకాపల్లి పట్టణానికి ఏడాదిన్నరగా నీటిసరఫరా విభాగమునకు శాశ్వత అసిస్టెంట్ ఇంజనీర్ లేకపోవడం దురదృష్టకరమాన్నారు. కాలువల నుండి సిల్ట్ తొలగించకపోవడం వల్ల కాలవుల్లో సిల్టు పేరుకుపోయి దోమలు పెరిగి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వీధి కుక్కలు వీధుల్లో స్వైర విహారం చేసి పిల్లలను మహిళలపై దాడి చేస్తున్నాయని వీధుల్లో నడవడానికి ప్రజలు భయభ్రాంతులవుతున్నారని అన్నారు. తక్షణం ఈ సమస్యను నివారించాలని ఆయన కమిషనర్ కు నివేదించారు

అనకాపల్లి పట్టణానికి ప్రత్యేకంగా మొబైల్ వెహికల్ ఫాగింగ్ మిషన్ అందుబాటులో లేకపోవడంతో అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ సరిగా జరగడం లేదు. దోమల పెరిగి డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్నాయని అన్నారు

అనకాపల్లి జోనల్ కార్యాలయంలో అన్ని కేటగిరీల్లో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. చాలా మంది అధికారులు పూర్తి స్థాయిలో కాకుండా డిప్యూటేషన్ పైన పని చేస్తున్నారు. పౌరుల సమస్యలను పరిష్కరించేందుకు ఆ నియమించిన అధికారులు కూడా జోనల్ కార్యాలయంలో అందుబాటులో ఉండడం లేదన్నారు.సంక్షేమ పథకాలు అందించడంతోపాటు స్పందన, జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష వంటి అనేక కార్యక్రమాల ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం ప్రజలకు పారదర్శక సుపరిపాలన అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షిస్తూ నిరంతరం పాటుపడుతున్నారు. కానీ అనకాపల్లి పట్టణంలో మాత్రం అధికారుల నుంచి స్పందన లేదు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వలన ప్రజల దృష్టిలో ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింటుందనీ ఆవేదన వ్యక్తం చేశారు .పరిపాలనా సౌలభ్యం కోసం ముఖ్యమంత్రి ఇప్పుడు అనకాపల్లి ప్రధాన కేంద్రంగా అనకాపల్లిని కొత్త జిల్లాని ఏర్పాటు చేశారు. కాని జివిఎంసి అనకాపల్లి జోన్‌లో పరిపాలన అందించడానికి సరైన అధికారుల అందుబాటులో లేరు. జిల్లావ్యాప్తంగా ప్రజలు తమ అన్ని అవసరాల కోసం జిల్లా అధికారులను అనకాపల్లిని సందర్శిస్తున్నారు. అనకాపల్లి పట్టణానికి సంబంధించి దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జివిఎంసి కమీషనర్ ని కోరుతున్నాను. కమీషనర్ తమ సమయాన్ని వెచ్చించి అనకాపల్లి జోనల్ కార్యాలయంలో నెలలో ఒక రోజు కేటాయించవలసిందిగా కోరారు . ఈ కార్యక్రమంలో కొణతాల భాస్కర్,మళ్ల రాజా, మాజీ కౌన్సిలర్ రాజా శేఖర్,విల్లూరి రాము మాజీ కౌన్సిలర్ కర్రి శ్రీమన్నారాయణ, మాజీ కౌన్సిలర్ కోటిపల్లి జేజబాబు, పలక కాసులు, ఆరేపు శ్రీనివాస్ రెడ్డి, వియ్యపు శ్రీనివాస్ యాదవ్, కటారి దేవుడు, మళ్ల రమణబాబు, నమ్మి బాబ్జి, తాకాసి సతీష్, బీసెట్టి కృష్ణప్పరావు, కాంద్రేగుల విశ్వేశ్వరరావు, ఆళ్ల ప్రవీణ్ కుమార్,యల్లపు శ్రీనివారావు,కర్రి అప్పాజీ,దొడ్డి రమణ కోటిపల్లి శ్రీను, జి భాగ్యలక్ష్మి, మల్ల పద్మ, కోరుమిల్లి ఆరుద్ర, రేభక ఇంద్ర కుమార్, కొణతాల పరదేశి నాయుడు, పెంటకోట కోదండపాణి, ఆడారి రవికుమార్, విల్లూరి శేఖర్, బుద్ధ శేఖర్, గాజుల రాంబాబు, నందవరపు కుమార్, కోయిలాడ నాగు తదితరులు పాల్గొన్నారు.

# తాబేలు ఉంగరం ధరించేటప్పుడు ఈ తప్పులు చేయకూడదు



తాబేలు నీటిలో నివసించే జంతువు. తాబేలును శుభ ప్రదంగా భావిస్తారు. ఇది అదృష్టం, ఆరోగ్యం మరియు సంపదను పెంచుతుందని నమ్ముతారు. తాబేలు ఉంగరాన్ని ధరించే వ్యక్తి ఎల్లప్పుడూ సంతోషంగా మరియు సానుకూలతతో ఉంటాడని మన సంస్కృతిలో ప్రస్తావించబడింది.

హిందూ పురాణాల ప్రకారం విష్ణువు యొక్క పది అవతారాలలో కూర్మావతార్ ఒకటి. లక్ష్మీదేవి కూడా నీటి నుండి పుట్టింది కాబట్టి లక్ష్మీదేవిని భక్తితో పూజించిన వారికి ఐశ్వర్యం కలుగుతుందని నమ్మకం.

అదేవిధంగా తాబేలు గుర్తు ఉన్న ఉంగరాన్ని ధరించిన వారు జీవితంలో విజయం సాధిస్తారు. అయితే తాబేలు ఉంగరాన్ని మన ఇష్టం వచ్చినట్లు వేసుకోవద్దు. ధరించేటప్పుడు కొన్ని నియమాలు పాటించడం చాలా ముఖ్యం. అందుకే తాబేలు ఉంగరం ధరించేటప్పుడు ఎలాంటి తప్పులు చేయకూడదో చూద్దాం.

తాబేలు ఉంగరాన్ని ధరించడం వల్ల వ్యక్తి జీవితంలో సానుకూల మార్పులు వస్తాయని పురాతన కాలం నుండి నమ్ముతారు. అయితే ఇది చాలా సున్నితమైన విషయం కాబట్టి తాబేలు ఉంగరాన్ని కొనుగోలు చేసేటప్పుడు మరియు ధరించేటప్పుడు కొన్ని నియమాలను పాటించడం చాలా ముఖ్యం. తాబేలు ఉంగరం ధరించేవారు ఉంగరాన్ని మధ్య వేలుకు లేదా చూపుడు వేలుకు ధరించాలి. ఇప్పటికీ ఈ ఉంగరాన్ని మీ కుడి చేతికి ధరించండి. శుక్రవారం సంపదకు దేవత అయిన లక్ష్మీదేవికి పవిత్రమైన రోజుగా పరిగణించబడుతుంది. ఈ రోజు మాత్రమే తాబేలు ఉంగరాన్ని కొనుగోలు చేసి ధరించడం ఉత్తమం. తాబేలు ఉంగరాన్ని ధరించినప్పుడు, దాని ముఖం మనకు ఎదురుగా ఉండాలి. మన వ్యతిరేక దిశలో ఉండకూడదు. వ్యతిరేక దిశలో ఉంటే అది మనకు అశుభం. తాబేలు ఉంగరాన్ని ధరించడం వల్ల మీరు ఉత్తమ ప్రయోజనాలను పొందడానికి పంచధాతు, అష్టధాతు మరియు వెండి తాబేలు ఉంగరం మంచిది. అలాగే తాబేలు ఉంగరాన్ని ధరించే ముందు ఉంగరాన్ని పచ్చి పాలలో నానబెట్టి, దానిని ధరించే ముందు లక్ష్మీ దేవి చిత్రం లేదా విగ్రహం ముందు పూజించండి. ఇది అద్భుతమైన ప్రయోజనాలను పొందేందుకు మిమ్మల్ని అనుమతిస్తుంది. పదే పదే ఉంగరం తీయడానికి వెళ్లవద్దు అది మంచిది కాదు. లక్ష్మీదేవి ముందు ఉంగరాన్ని ధరించడం వల్ల దైవిక శక్తి వస్తుందని నమ్ముతారు. తాబేలు ఉంగరం ఎందుకు ధరించాలి? 1. సంపద మరియు శ్రేయస్సు పెరుగుతుంది ఎవరైతే తాబేలు ఉంగరాన్ని సరిగ్గా ధరిస్తారో వారికి సంపద మరియు శ్రేయస్సు పెరుగుతుంది. మీరు వ్యాపారంలో చాలా నష్టపోయినట్లయితే, ఈ ఉంగరాన్ని ధరించడం వలన మీరు లాభాలను పొందగలుగుతారు. అంతే కాదు మునుపెన్నడూ లేనివిధంగా మీరు సంపదను కనుగొనబోతున్నారు. మరియు మీ జీవితంలో ప్రతిదీ మెరుగ్గా ఉంటుంది.

2. విష్ణువు మరియు లక్ష్మీదేవి ఆశీస్సులు మీపై ఉండుగాక ఇది విష్ణువు మరియు లక్ష్మీ దేవితో దగ్గరి సంబంధం కలిగి ఉన్నందున, తాబేలు ఉంగరాన్ని ధరించడం వలన లక్ష్మి మరియు విష్ణువు యొక్క ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ మీపైకి వస్తాయి. మరియు మీరు కోరుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతారు. మరియు మీ జీవితంలో విజయం సాధించడానికి. 3. సానుకూల ప్రభావాన్ని కలిగి ఉంటుంది వాస్తు శాస్త్రం మరియు ఫెంగ్ షుయ్ చైనీస్ శాస్త్రం ప్రకారం, మీ జీవితంలో సమతుల్యత, సానుకూలత మరియు ప్రశాంతతను తీసుకురావడానికి తాబేలు ఉంగరాన్ని ధరించడం సిఫార్సు చేయబడింది. ఇది మీ వ్యక్తిగత సంబంధాలను సానుకూలంగా ప్రభావితం చేయడమే కాకుండా ప్రేమ మరియు బంధాన్ని కూడా పెంచుతుంది. తాబేలు ఉంగరాలను ప్రతి ఒక్కరూ తరచుగా ధరిస్తారు, వాటిని శుభ చిహ్నాలుగా నమ్ముతారు. కానీ ఎలా ధరించాలి? చాలా మందికి కొన్ని సూక్ష్మ విషయాల గురించి తెలియదు. కాబట్టి తాబేలు ఉంగరం ధరించే ముందు ఈ విషయాలు తెలుసుకోండి.

# భారత్‌లోని వింతైన పండుగలు



భారత్ లో ఎన్నో సంస్కృతి సాంప్రదాయాలు, ఆచారాలు పాటిస్తుంటారు ప్రజలు. ప్రతి రాష్ట్రానికి పూర్తిగా భిన్నమైన సంస్కృతులు ఉంటాయిక్కడ. ఇందులో కొన్ని చాలా విచిత్రంగా కూడా ఉంటాయి. మరికొన్ని ఒళ్లు గగుర్పొడిచేలా ఉంటాయి.

**భాగోరియా వేడుక, మధ్యప్రదేశ్:** దేశంలోని చాలా ప్రాంతాల్లో హెూలీ జరుపుకుంటారు. పిల్లలు, పెద్దలు వీధుల్లోకి వచ్చి ఒకరిపై ఒకరు వివిధ రంగులు చల్లుకుంటారు. అయితే అలాంటి ఓ పండగను మధ్యప్రదేశ్ ప్రజలు కూడా జరుపుకుంటారు. అయితే ఇక్కడ రంగు చల్లడం వెనక చాలానే కసరత్తు చేయాల్సి ఉంటుంది. అదేంటి అనుకోవద్దు. ఎందుకంటే ఇక్కడ రంగు చల్లితే దాదాపు సగం పెళ్లైపోయినట్లే. భాగోరియా వేడుకగా పిలిచే ఈ పండగను స్థానికులు వివాహ్ బజార్ అని కూడా పిలుచుకుంటారు. ఏటా హెూలీకి వారం రోజుల ముందు భాగోరియా పండుగ జరుపుకుంటారు. ఈ వేడుకలో అమ్మాయిలు, అబ్బాయిలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుతారు. రంగు చల్లిన వారు ఓకే అనుకుంటే వివాహం అయిపోయినట్లే. మధ్యప్రదేశ్ లోని నిమార్, బజబువా, ధార్, బద్వానీ, అలిరాజ్ పూర్ ప్రాంతాల్లోని భిల్, భైలాల్ తెగలకు చెందిన గిరిజనులు ఈ వేడుక చేసుకుంటారు. ఆటపాటలు, గిరిజన నృత్యాలు, సంగీత వాయిద్యాలతో చాలా అట్టహాసంగా జరుగుతుంది ఈ వేడుక.

**అగ్ని ఖేలి, కర్ణాటక:** కర్ణాటక కటీల్ ప్రాంతంలోని దుర్గా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో అమ్మవారిని ప్రసన్నం చేసుకునేందుకు ఈ వేడుక జరుపుకుంటారు. ఇందులో పాల్గొనే వ్యక్తులు కేవలం ధోతీ మాత్రమే ధరిస్తారు. కర్రలకు నిప్పు వెలిగించి వాటిని ఒకరిపై ఒకరు విసురుకుంటారు. రావి పోసవానికే వార్షిక ఉత్సవాల్లో భాగంగా ఈ వేడుక నిర్వహిస్తారు. అత్తూరు, కొడెట్టూరు అనే రెండు గ్రామాలకు చెందిన వారు ఇందులో పాల్గొంటారు. స్నేహితులు, తెలిసిన వారే అయినా శత్రువుల్లా బరిలోకి దిగుతారు. మొత్తం 15 నిమిషాల పాటు సాగే ఈ వేడుకలో చాలా మంది మంటలు తగిలి తీవ్ర గాయాలు కూడా అవుతుంటాయి. ఆ గాయాలపై అమ్మవారి కుంకుమ చల్లుకుంటారు. ఏటా ఏప్రిల్ నెలలో 8 రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది.

**తైపూసం, తమిళనాడు:** సినిమాల్లో, సోషల్ మీడియాల్లో ఈ పండగకు సంబంధించిన ఫొటోలు చాలా మంది చూసే ఉంటారు. ఒంటికి సూదులు, కత్తులు, శూలాలు, మేకులు గుచ్చుకుంటారు. చెంపలకు, నాలుకలకు సూదులు గుచ్చుకుంటారు. తలపైన కావడి మోస్తూ చెప్పులేకుండా ఊరేగింపుగా వెళ్తుంటారు. ఈ పండగను తమిళనాడుతో పాటు, తమిళులు ఎక్కువగా ఉన్న మలేషియా, సింగపూర్, శ్రీలంక, మారిషస్ వంటి దేశాల్లోనూ ఘనంగా నిర్వహిస్తారు. ఏటా తమిళ నెల థాయ్ లో పౌర్ణమి రోజున తైపూసం పండుగ చేసుకుంటారు. రాక్షసుడు శూరపద్మను ఓడించడానికి పార్వతీదేవి మురుగన్ (సుబ్రహ్మణ్యస్వామికి) ఆయుధం ఇచ్చిన రోజు ఇది. ఈ పండగ వేళ రోజంతా ఉప వాసం ఉంటారు. ప్రాపంచిక సుఖాలకు దూరం గా ఉంటారు. శారీరక, మానసిక కష్టాలను భరించడం ద్వారా, భక్తులు తమను తాము శుద్ధి చేసుకుంటారని విశ్వాసం.

**కర్ణీమాత ఫెస్టివల్, రాజస్థాన్:** రాజస్థాన్ లోని బికనీర్ కు 30 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది దేశ్నోకే అనే గ్రామం. ఇక్కడే ఉంటుంది కర్ణీ మాత దేవాలయం. కర్ణీ మాతను దుర్గాదేవి అవతారంగా భావిస్తారు. ఇక్కడి ఆలయంలో వేలాది ఎలుకలు కనిపిస్తాయి. వాటిని దేవతాస్వరూపాలుగా చూస్తారు భక్తులు. నిత్యం పూజారులు వాటికి పాలు, ప్రసాదాలు అందిస్తుంటారు. ఈ ఎలుకలు కర్ణీ మాత వారసులని, కర్ణీ మాత తెగ వారని, సైనికులు అని రకరకాలుగా భక్తులు నమ్ముతారు. ఇక్కడ ఎలుకలు తినగా మిగిలిపోయిన ఆహారాన్ని నైవేద్యంగా స్వీకరిస్తారు. ఒకవేళ ఎవరి కాలి కిందైనా పడి ఎలుక చనిపోతే, దాని స్థానంలో వెండి ఎలుకను ఆలయానికి సమర్పించాలని చెబుతారు. చైత్రమాసంలో, ఆశ్వయుజమాసంలోనూ జరిగే నవరాత్రుల సమయంలో ఇక్కడికి వేలాది మంది భక్తులు వస్తుంటారు. ఎలుకలకు నైవేద్యం అందిస్తుంటారు.

**మాడే మాడే స్నాన, కర్ణాటక:** కర్ణాటక సుళ్యాలోని కుక్కే సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో ఈ ఆచారాన్ని ప్రతి సంవత్సరం పాటిస్తారు. ఏటా తివూయం రోజు అనేక మంది యాత్రికులు ఇక్కడికి వస్తారు. నవంబర్ లేదా డిసెంబర్ మొదటి వారంలో నిర్వహించే చంపా షష్ఠి వేడుక రోజు ఈ మాడే మాడే స్నాన ఆచారాన్ని పాటిస్తారు. మొదట కొందరు విస్తరాకుల్లో భోజనం చేస్తారు. వారి తిని వదిలేసిన ఆకులను అక్కడే ఉంచేసి వాటిపై ప్రజలు పొర్లు దండాలు పెడుతుంటారు. ఇలా చేస్తే చర్మ వ్యాధులు తగ్గిపోతాయని, పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం.

# ఈ పుచ్చకాయ. ప్రత్యేకతలు తెలిస్తే నోరెళ్ల బెట్టాల్సిందే



లక్షల రూపాయలకు కొని అమ్ముకుంటున్న ఈ పుచ్చకాయ ప్రత్యేకత ఏంటని ఆశ్చర్యపోతున్నారా..? అయితే దీని వెనుక కారణం ఏంటో తెలిస్తే ఆశ్చర్యపోతారు. ఈ పుచ్చకాయ చాలా మెరుస్తూ నలుపు రంగులో ఉంటుంది. ఇది మామూలు పుచ్చకాయల అస్సలు కనిపించదు.

వేసవిలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తినే పుచ్చకాయ సాధారణంగా కిలో రూ.20 నుంచి 50,70 వరకు పలుకుతుంది. అయితే లక్ష రూపాయల విలువైన పుచ్చకాయ ఉందంటే మీరు నమ్మగలరా..? అవును.. మీరు వింటున్నది నిజమే.. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పుచ్చకాయ రకం ఒకటి ఉంది. ఈ పుచ్చకాయ అరుదైన జాతి కావడంతో దీని విలువ లక్షల రూపాయలు పలుకుతోంది.. డెన్సుకే బ్లాక్ పుచ్చకాయ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనదిగా అమ్ముడవుతోంది. దీనిని నల్ల పుచ్చకాయ అని కూడా అంటారు. అత్యంత ఖరీదైన, అరుదైన పుచ్చకాయ ఎక్కడ దొరుకుతుంది.

ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పుచ్చకాయ జపాన్‌లో ఉంది. చాలా అరుదైన ఈ పుచ్చకాయ జపాన్‌లోని హక్కైడో ద్వీపం ఉత్తర భాగంలో కని పిస్తుంది. అన్ని ప్రదేశాలలో అం దుబాటులో ఉండదు. ఈ పుచ్చకాయ జాతి చాలా అరుదు. ఈ జాతికి చెందిన పుచ్చ కాయలు ఏడాదికి100 మాత్రమే సాగు చేస్తారు. ఈ కారణంగానే ఇది ధర అత్యంత ఖరీదు.

సాధారణంగా మార్కెట్‌లో కిలో పుచ్చకాయ ధర రూ. 20-30 నుంచి 50-70 రూపాయల వరకు ఉంటుంది. కానీ డెన్సుకే బ్లాక్ వాటర్ మిలన్ మాత్రం సాధారణ మార్కెట్‌లో విక్రయించబడదు. ఈ పుచ్చకాయ ప్రతి సంవత్సరం వేలం వేయబడుతుంది. దీన్ని కొనుగోలు చేసేందుకు కొనుగోలుదారులు భారీగా వేలం వేశారు. 2019 సంవత్సరంలో ఈ అరుదైన పుచ్చకాయ అత్యధికంగా రూ. 4 లక్షల బిడ్ వచ్చింది. కోవిడ్ మహమ్మారి సమయంలో దీని ధర బాగా తగ్గింది. కానీ, నేటికీ ఈ రకం పుచ్చకాయ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనదిగా అమ్ముడవుతోంది.

# రాత్రిపూట వండిన చపాతీని ఉదయాన్నే తింటే ..



మనలో చాలా మంది భోజనం చేసేటప్పుడు ముక్కు పగలకొడతారు. చాలా మందికి తాజా ఆహారం కావాలి. ఒక విధంగా పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. కానీ పరిస్థితి బాగోలేనప్పుడు మన ఆహారం మనకే కావాలి. ఆహారం తీసుకుంటే ఎసిడిటీ, కొన్నిసార్లు ఫుడ్ పాయిజనింగ్ మామూలే. కానీ కొన్ని అధ్యయనాల ప్రకారం, వారి ఆహారం ఆరోగ్యానికి మంచిది.

చపాతీ తింటే ఆరోగ్యానికి చాలా మంచిది. గోధుమ పిండి మరియు నీరు కలపడం ద్వారా చపాతీ తయారు చేయబడుతుంది. చపాతీ చేసిన తర్వాత అందులో నీటి శాతం ఉండదు. కాబట్టి దీన్ని కొన్ని గంటల పాటు ఉంచి తీసుకోవడం వల్ల ఎలాంటి సమస్యా ఉండదు.

రాత్రిపూట చపాతీ ఉదయం తినవచ్చా?

చాలా ఇళ్లలో మిగిలిపోయిన ఆహారాన్ని వీధికుక్కలకు తినిపిస్తారు. లేదా అది విసిరివేయబడుతుంది. కానీ రాత్రిపూట చపాతీ చేస్తే బ్రేక్‌ఫాస్ట్‌గా ఉపయోగించవచ్చు. చపాతీని 12-15 గంటలు ఉంచుకోవచ్చు. ఇది ఏ విధంగానూ సమస్య కాకూడదు. అయితే పదిహేను గంటల తర్వాత ఆరోగ్యంలో హెచ్చుతగ్గులు ఉండవచ్చు కాబట్టి ఆహారం కోసం వెళ్లకండి. కాబట్టి చపాతీ వల్ల కలిగే ఆరోగ్యకర ప్రయోజనాలేంటో తెలుసుకుందాం.

**1. రక్తపోటును నియంత్రిస్తుంది**

వీరిలో చాలా మంది ఇటీవల రక్తపోటు సమస్యతో బాధపడు తున్నారు.

ఉదయాన్నే చపాతీతో పాటు ఒక గ్లాసు పాలు తాగితే రక్తపోటు అదుపులో ఉంటుంది. చపాతీని ఏ పల్యాతో కలిపి తినకుండా, పాలతో కలిపి తింటే ఆరోగ్యానికి చాలా మంచిది. ఇప్పటికీ పాలలో అనేక పోషకాలు ఉన్నాయి, ఇవి మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

**2. కడుపు సమస్యలకు పరిష్కారం**

కడుపు సమస్యలు చాలా మందికి సాధారణం. ఏ ఆహారం తీసుకున్నా అది వారి శరీరాన్ని ప్రభావితం చేయదు. ఒక సమస్య లేదా మరొకటి కనిపిస్తుంది. చపాతీ తింటే అన్ని సమస్యలు తీరిపోతాయి. ఎసిడిటీ, మలబద్ధకం, గ్యాస్ సమస్యను పరిష్కరిస్తుంది.

**3. మధుమేహ సమస్యను నియంత్రిస్తుంది**

తమమ్ చపాతీ మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మంచిది. ఉదయాన్నే పాలతో చపాతీ తింటే మధుమేహం సమస్య అదుపులో ఉంటుంది. చపాతీని పాలలో ఆరు నుంచి ఏడు నిమిషాలు నానబెట్టి తర్వాత తినాలి. ఇది సరైన చర్య. ఇలా తినడం ఆరోగ్యానికి మంచిది.

**4. శరీర ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది**

మన శరీరం ఇటీవలి వాతావరణానికి అనుగుణంగా లేదు. ఒక్కోసారి కొన్ని కారణాల వల్ల మన శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. అలాంటప్పుడు శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు రకరకాల ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోయింది. దీనికి చక్కటి పరిష్కారం చపాతీని పాలలో ముంచి ఉదయాన్నే తినాలి. ఇది మీ శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది.

రాత్రిపూట చపాతీని ఉదయం తింటే ఇబ్బంది ఉండదు. ఇది ఆరోగ్యానికి మంచిది. కానీ 12-15 గంటలలోపు తినండి. ఇది మీ అనేక ఆరోగ్య సమస్యలను పరిష్కరిస్తుంది.

# వర్షాకాలంలో జాగ్రత్త..! మీ చేతులు కాళ్లను శుభ్రంగా, మెరుస్తూ ఉంచుకోవటం ఎలాగంటే



ఇంట్లో తయారు చేసే స్క్రబ్: పసుపు, కాఫీ, పంచదారతో ఈ స్క్రబ్‌ను తయారు చేసి ఒక గిన్నెలో వేసి ఫ్రిజ్‌లో ఉంచండి. వారానికి ఒకసారి అప్లై చేయడం వల్ల చాలా పని చేస్తుంది. చేతులు, కాళ్లు శుభ్రంగా ఉంటాయి.

ఇంట్లో తయారు చేసే స్క్రబ్: పసుపు, కాఫీ, పంచదారతో ఈ స్క్రబ్‌ను తయారు చేసి ఒక గిన్నెలో వేసి ఫ్రిజ్‌లో ఉంచండి. వారానికి ఒకసారి అప్లై చేయడం వల్ల చాలా పని చేస్తుంది. చేతులు, కాళ్లు శుభ్రంగా ఉంటాయి.

మురికి నీటి బురద కూడా వివిధ ఇన్ఫెక్షన్లకు సంభావ్యతను కలిగి ఉంటుంది. చేతులు, కాళ్ళ చర్మంపై నల్ల మచ్చలు ఏర్పాడుతుంటాయి. ఈ సమయంలో చర్మ సమస్యలు కూడా పెరుగుతాయి. బ్యూటీ ట్రీట్‌మెంట్లు చేయడానికి పార్లర్‌కు వెళ్లడం ఎల్లప్పుడూ సాధ్యం కాదు. పెడిక్యూర్, మానిక్యూర్ అవకాశాలు ప్రతిసారి ఉండవు.

కాబట్టి ఈ ప్యాక్ ను ఇంట్లోనే తయారు చేసుకోండి. ఈ ప్యాక్‌ని వారానికి ఒకసారి అప్లై చేయడం వల్ల లాభం ఉంటుంది. మీరు ఈ ప్యాక్‌ను తయారు చేసి 1-15 నెలల వరకు ఫ్రిజ్‌లో ఉంచవచ్చు. ఇది చర్మం సమతుల్యతను కాపాడుతుంది.

ఒక చెంచా పసుపు పొడి, ఒక చెంచా కాఫీ పొడిని బాణలిలో వేసుకుని నల్లగా మారే వరకు కలుపుతూ ఫ్రై చేసుకోవాలి.

ఒక చెంచా పంచదార, మూడు చెంచాల కర్పూరం బాగా పొడర్ చేసి వేసుకోవాలి. పసుపు-కాఫీ పొడిని పంచదార-కర్పూరం పొడిని వేసి కలపండి.

ఇప్పుడు అందులో మూడు చెంచాల కొబ్బరి నూనె కలపాలి. మొత్తం మీద చాలా మంచి స్క్రబ్ తయారవుతుంది.

ఈ ప్యాక్ పొడిగా కాకుండా తడిగా అప్లై చేసుకున్నప్పుడు చాలా బాగా పనిచేస్తుంది. చర్మంపై కొన్ని చెంచాల నీటిని పోసి, ఆపై ఈ ప్యాక్‌ను అప్లై చేయండి. తర్వాత 20 నిమిషాలు అలాగే ఉంచి నీళ్లతో కడిగేయాలి. చేతులు, కాళ్ళు మునుపటి కంటే చాలా శుభ్రంగా తయారవుతాయి.

# గుండెకు మేలు చేసే ఫుడ్స్ తింటున్నారా లేదా ?



బిజీ బిజీ లైఫ్ స్టైల్ కారణంగా మనిషి ఆరోగ్యంపై, తమ లైఫ్ స్టైల్ పై ఎక్కువగా దృష్టి పెట్టలేకపోతున్నాడు. ఫలితంగా అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. అందులో ముఖ్యమైనది హార్ట్ ఎటాక్స్. వయస్సు, లింగ బేధం లేకుండా పిన్న వయస్సు నుంచి పెద్ద వయస్సు వరకు అన్ని వయస్సు ల వారిని గుండె నొప్పి వేధిస్తోంది.

అసలు గుండె నొప్పి రాకుండా గుండె ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవాలంటే, ఏం చేయాలి, ఎలాంటి ఫుడ్స్ తింటే గుండె ఆరోగ్యానికి మంచిది అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం రండి.

**గ్రీన్ వెజిటబుల్స్** : పాలకూర, బ్రోకోలి, లీఫ్ క్యాబేజ్ వంటి గ్రీన్ వెజిటేబుల్స్ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. గుండె ఆరోగ్యానికివిటమిన్ ఎంతో మేలు చేస్తుంది. పాలకూర, బ్రోకోలి, లీఫ్ క్యాబేజ్ వంటి ఆకు కూరల్లో విటమిన్ కే పుష్కలంగా లభిస్తుంది.

**అవోకాడోస్** : అవోకాడోస్ గుండె ఆరోగ్యానికి మంచిది. అవోకాడోలో మోనోసాచ్యురేటెడ్ ఫ్యాట్స్ పుష్కలంగా ఉంటాయి. శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ లెవెల్స్‌ని తగ్గించడంలో మోనోసాచ్యురేటెడ్ ఫ్యాట్స్ ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి. అందుకే అవోకాడో తింటే కొలెస్ట్రాల్‌ని కొంతమేరకు కరిగించుకోవడం సులభం అవుతుంది.

**ఫ్యాటీ ఫిష్** : సాల్మన్, మెకెరెల్, సార్డైన్స్, టునా వంటి ఫ్యాటీ ఫిష్ రకాలైన చేపల్లో ఒమెగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. అందుకే సాల్మన్, మెకెరెల్, సార్డైన్స్, టునా రకం చేపలు తింటే గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

**వాల్‌నట్స్** : వాల్‌నట్స్‌లో కూడా ఒమెగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ , అన్‌సాచ్యురేటెడ్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి మీ డైలీ డైట్‌లో భాగం చేసుకున్నట్టయితే, అది బ్యాడ్ కొలెస్ట్రాల్ లెవెల్స్‌ని తగ్గిస్తుంది. ఫలితంగా గుండె నొప్పి వంటి సమస్యలు నివారించవచ్చు.

**డార్క్ చాకోలెట్స్** : డార్క్ చాకోలెట్స్‌లో ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ ఫ్లేవనాయిడ్స్ గుండె ఆరోగ్యానికి మంచిది. అలాగని చాకొలెట్స్ ని మోతాదుకు మించి తీసుకోవద్దు. అది కూడా ఆరోగ్యానికి హానికరమే అవుతుంది. ముఖ్యంగా చాక్లెట్స్ ని ఎక్కువగా తినడం వల్ల దంతాల్లో క్యావిటి వచ్చే ప్రమాదం ఉంటుంది.

**టమాటాలు** : టమాటలు గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో శరీరానికి సహాయపడతాయి. టమాటాల్లో లైకోపెన్ అనే పదార్థం ఉంటుంది. ఇది గుండెకు మేలు చేయడమే మాత్రమే కాకుండా క్యాన్సర్ నివారిణిగానూ పనిచేస్తుంది. ఈ లైకోపెన్ ని యాంటీ ఆక్సిడెంట్ విటమిన్ గానూ పిలుస్తుంటారు. టమాటాలు, పుచ్చకాయలు, స్ట్రాబెర్రీలు వంటి పండ్లు, కూరగాయలకు ఆ రెడ్ కలర్ రావడానికి కూడా ఈ లైకోపెన్ కారణం.

**గ్రీన్ టీ** : గ్రీన్ టీ వల్ల గుండెకు మాత్రమే కాదు.. శరీరానికి చాలా లాభాలు ఉన్నాయి. ఇది శరీరంలో ఉష్ణోగ్రతలను నియంత్రించడమే కాకుండా బ్లడ్ ప్రెషర్‌ని తగ్గించడం, కొలెస్ట్రాల్ లెవెల్స్ తగ్గించడం, అధిక బరువును తగ్గించడంతో పాటు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

## విద్యార్థులకు విజ్ఞానం

కాగితం ఏ దేశంలో కనుగొనబడింది? - చైనా

భారతదేశంలోని సాయుధ దళాల సుప్రీం కమాండర్ ఎవరు? - రాష్ట్రపతి

ఏ గొప్ప వ్యక్తిని 'ఐరన్ మ్యాన్' అని పిలుస్తారు? - సర్దార్ పటేల్

టెలిఫోన్‌ను ఎవరు కనుగొన్నారు? - అలెగ్జాండర్ గ్రాహం బెల్

దాదాసాహెబ్ అవార్డు ఏ రంగంలోని వారికి ఇవ్వబడుతుంది? - సినిమా

భూమి యొక్క వాతావరణంలో (అట్మాస్ఫియర్) ఎంత శాతం 29 కి.మీ ఎత్తులో ఉంది? - 97%

భారత జాతీయ జెండా పొడవు మరియు వెడల్పు నిష్పత్తి ఎంత- 3:2

స్థానిక ప్రభుత్వంలో అతి తక్కువ యూనిట్ ఏది- గ్రామ పంచాయతీ

ప్రసిద్ధ నృత్యం కథాకళి ఏ రాష్ట్రానికి సంబంధించినది- కేరళ

గోల్ గుంబజ్ స్మారక చిహ్నం ఎక్కడ ఉంది? - బీజాపూర్

సంవర్గమాన (లాగర్థమిక్) పట్టికలను ఎవరు కనుగొన్నారు? - జాన్ నేపియర్

కామెర్లు ఏ అవయవం దెబ్బతినడం వల్ల వస్తుంది? - లివర్

భారతదేశంలో మొదటి అణు విద్యుత్ కేంద్రం ఎక్కడ స్థాపించబడింది? - తారాపూర్ (మహారాష్ట్ర)

భారత రాజ్యాంగంలో ఎన్ని ప్రాథమిక హక్కులు ప్రస్తావించబడ్డాయి? - ఆరు

భారత రాజ్యాంగం ప్రకారం ఏ ఆర్టికల్/ఆర్టికల్ అత్యవసర సమయంలో కూడా సస్పెండ్ చేయబడదు? - ఆర్టికల్ 20 మరియు 21

భారతదేశ మొదటి వైస్రాయ్ ఎవరు? - లార్డ్ కానింగ్

భారత రాష్ట్రపతి కావడానికి కనీస వయస్సు ఎంత? - 35 సంవత్సరాలు

నీతి ఆయోగ్ ఏ సంస్థ స్థానంలో ఏర్పాటు చేయబడింది? - ప్రణాళికా సంఘం

భారతదేశంలో ఎన్ని రకాల రాజ్యాంగం రిట్‌లు ఉన్నాయి? - 5

భారత రాజ్యాంగంలో ఎన్ని ప్రాథమిక విధులు పేర్కొనబడ్డాయి? - పదకొండు

## సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గౌరీపతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, రిటైర్డ్ డిఇఓ కన్నెపల్లి వెంకట గౌరీపతి ఆంధ్ర ప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ద్వారకా తిరుమలలో జరిగిన రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో సీనియర్ జిల్లా అధ్యక్షులు అయిన గౌరీపతిని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల పరిధి నుంచి నలుగురు ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. వారిలో గౌరీపతి ఒకరు. ఎన్నికల్లో ద్వారకా తిరుమల ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు వెంపరాల నారాయణరావు రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీ లో కీలకమైన ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కేవీ గౌరవపతిని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం, ప్రతినిధులు, బ్రాహ్మణ సంక్షేమ సమితి ప్రతినిధులు, విశ్రాంత అధికారులు, ఉద్యోగుల సంఘ సభ్యులు, అనకాపల్లి బ్రాహ్మణ క్షత్రియ వైశ్య సంక్షేమ సంఘం కార్యవర్గం హర్షం ప్రకటించి, అభినందనలు తెలియజేశారు. ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేసే పదవి విరమణ పొందిన గౌరీపతి, బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి తదితర పలు విధులు నిర్వహిస్తున్నారు.

## అనకాపల్లి - అచ్చుతాపురం రోడ్డు విస్తరణపై మంత్రి అమర్నాథ్ సమీక్ష

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ (ఎడిబి) ప్రతినిధులతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ భేటీ అయ్యారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రవి పటాన్శెట్టితో కలిసి ఎడిబి ప్రతినిధులతో వివిధ అంశాలపై చర్చించారు. ముఖ్యంగా అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు విస్తరణ పనులపై మంత్రి మాట్లాడుతూ ఈ రోడ్డు రెండు నియోజకవర్గాలను, ఇండస్ట్రియల్ పార్కును కలుపుతుందని, ఈ రోడ్డుపై నిత్యం వేలాది వాహనాలు ప్రయాణం చేస్తుంటాయని అత్యంత కీలకమైన ప్రతిష్టాత్మకమైన ఈ రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూజ చేయాలని ఏడిబి ప్రతినిధులను కోరారు. రోడ్డు విస్తరణకు సంబంధించినభూ సేకరణ పనులు పూర్తయ్యాయని అమర్నాథ్ చెప్పారు. అలాగే ఈ రోడ్డుపై ఉన్న ఆక్రమణదారులతో తాము చర్చలు జరిపామని, నష్టపరిహారం చెల్లించే విషయంలో కూడా ఒక ఖచ్చితమైన నిర్ణయానికి వచ్చామని మంత్రి చెప్పారు. నష్టపరిహారం కింద సుమారు 106 కోట్ల రూపాయలను చెల్లించవలసి ఉందని ఈ మొత్తాన్ని నాలుగు విడతల్లో ప్రభుత్వం నుంచి తీసుకురానున్నామని మంత్రి ఏడిబి ప్రజలకు వివరించారు. ప్రభుత్వం నుంచి వచ్చే మొత్తంలో కొంత భాగాన్ని నష్టపరిహానానికి, మరికొంత భాగాన్ని రోడ్డు నిర్మాణానికి వినియోగించాలని ఆయన సూచించారు. ఇందుకు ఏడిబి ప్రతినిధులు అంగీకరించారు.

కాగా ఈ రోడ్డు విస్తరణ పనులు పూర్తయితే, బ్రాండిక్స్ కంపెనీలో మరింత మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని మంత్రి చెప్పారు.

# అదనపు విద్యుత్ చార్జీలు తగ్గించాలి : సిపిఎం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ప్రజలపై అదనపు విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని శుక్రవారం పరవాడ సబ్ స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు దేశపత్రినిపాలెం మాజీ ఉపసర్పంచ్ వి.వి. రమణ మాట్లాడుతూ ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు నాన ఇబ్బందులు పడుతున్నారు ఇప్పుడు మూలిగే నక్కు పై తాటిపండు పడ్డట్టు విద్యుత్ ఛార్జీలు దొంగ దారిన ట్రూ ఆఫ్ చార్జీలు, అదనపు చార్జీలు సర్దుబాటు పేరుతో 2014 నుండి 2023 వరకు వాడిన కరెంటుకు బిల్లులు కట్టిన మళ్లీ విద్యుత్ సంస్థలు నష్టం వస్తుందని మళ్లీ యూనిట్ కి 80 పైసలు పెంచి ఇప్పుడు కట్టమనడం అన్యాయం స్మార్ట్ మీటర్లు పేరుతో మరింత దోపిడీ చేస్తున్నది ఆదాని కి స్మార్ట్ మీటర్లు బిగించే కాంట్రాక్టు అప్పగించి ప్రజలను దోచుకోవడానికి మోడీ జగన్ ప్రభుత్వాలు కుట్రపూర్తిగా ఉన్నాయన్నారు

వ్యవసాయ బోర్లకు మీటర్లు పెట్టి ఆ భారాలను కూడా ప్రజలపై మోపుతుంది విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై తీవ్రమైన బారాలు ప్రభుత్వం చర్యలు చేపడుతుంది ఇలా అన్ని వర్గాల ప్రజలపై విద్యుత్ ఛార్జీలు పెంచడం అన్యాయం ఎటువంటి ప్రతిపాదనలు వెంటనే ఉపసరించుకోవాలని లేదంటే ప్రజలను సమీకరించి మరింత ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పిడి నాయుడు. లోహిత, వెంకటరమణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వివేకా హత్య కేసులో నిందితులకు జులై 14 వరకు రిమాండ్ పొడిగింపు



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సోదరుడు మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసు దర్యాప్తుకు సంబంధించి సీబీఐకి సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు జూన్ 30తో ముగియనుంది. జూన్ 30 నాటికి వివేకా హత్య కేసును తేల్చాలని సుప్రీంకోర్టు సీబీఐకి గడువు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఇంతవరకు దర్యాప్తు కొలిక్కి రాలేదు. దీంతో సీబీఐ ఏ నిర్ణయం తీసుకోనుంది? సుప్రీంకోర్టు ఏం చేయనుందనే అనే అంశాలపై ఉత్కంఠ నెలకొంది.

మరోవైపు ఈ కేసులో నిందితుడిగా ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ రద్దు కోరుతూ వివేకా కుమార్తె సునీత వేసిన పిటిషన్ పై జులై 3న సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది. అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా జులై 3న సుప్రీంకోర్టుకు కేసు దర్యాప్తు పురోగతిని సీబీఐ వివరించి సమయం కోరే అవకాశముందని తెలుస్తోంది. విచారణను పూర్తి చేసేందుకు తమకు మరింత గడువు నివ్వాలని సీబీఐ అభ్యర్థించే అవకాశముంది.

మరోవైపు జూన్ 30న హైదరాబాద్ లోని సీబీఐ కోర్టులో వివేకా హత్య కేసుపై విచారణ జరిగింది. నిందితులు భాస్కర్ రెడ్డి శివశంకర్ రెడ్డి ఎర్ర గంగిరెడ్డి సునీల్ యాదవ్ ఉమాశంకర్ రెడ్డి ఉదయ్కుమార్ రెడ్డిలను చంచల్ గూడ జైలు నుంచి సీబీఐ కోర్టుకు తరలించారు. నిందితుల రిమాండ్ గడువు ముగియడంతో వారిని న్యాయస్థానంలో హాజరుపరిచారు.

ఈ నేపథ్యంలో నిందితుల రిమాండ్ ను సీబీఐ కోర్టు పొడిగించింది. ఆరుగురు నిందితులు ఎర్ర గంగిరెడ్డి సునీల్ యాదవ్ ఉమాశంకర్ రెడ్డి దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి వైఎస్ భాస్కర్ రెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డిల రిమాండ్ను జులై 14 వరకు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

మరోవైపు ఈ కేసుకు సంబంధించి అనుబంధ చార్జిషీట్ ను కోర్టులో సీబీఐ దాఖలు చేసింది. ఇప్పటికే రెండు చార్జిషీట్లు దాఖలు చేయగా.. ఇది మూడోది. కడప ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి ఉదయ్కుమార్రెడ్డిపై సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసింది. 2021లో తొలి చార్జిషీట్ 2022 జనవరిలో సప్లిమెంటరీ చార్జిషీట్ ఇప్పుడు తాజాగా జూన్ 30న మూడో చార్జిషీట్ దాఖలు చేసింది.

# మాది కుటుంబ పార్టీయే: తమిళనాడు సీఎం !



తమిళనాడు ముఖ్యమంత్రి డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమది కుటుంబ పార్టీయేనని పేర్కొన్నారు. అలాగే తమ పార్టీలోని వారంతా తమ కుటుంబ సభ్యులేనని తెలిపారు. డీఎంకే వ్యవస్థాపకుడు అన్నాదురై పార్టీ నేతలను కార్యకర్తలను తమ్ముడూ అని పిలిచేవారని స్టాలిన్ గుర్తు చేశారు.

అలాగే తన తండ్రి మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి సైతం పార్టీ నేతలను కార్యకర్తలను తోబుట్టువులారా అని పిలిచేవారన్నారు. అందుకే తమ పార్టీని కుటుంబ పార్టీగా పేర్కొంటున్నారని స్టాలిన్ బీజేపీ నేతలకు కౌంటర్ ఇచ్చారు.

డీఎంకే కుటుంబ పార్టీ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలకు స్టాలిన్ ఈ మేరకు స్పందించారు. డీఎంకే కుటుంబాలే ఏళ్ల తరబడి అభివృద్ధి చెందుతున్నాయని.. డీఎంకే కుటుంబ రాజకీయాలు నడుపుతోందని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే.

ఈ నేపథ్యంలో డీఎంకే ఉన్నత కార్యాచరణ మండలి సభ్యుడు గుమ్మిడిపూండి వేణు మనవరాలు అశ్విని వివాహ వేడుకకు హాజరైన ముఖ్యమంత్రి స్టాలిన్.. ప్రధాని మోదీ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. వాస్తవానికి డీఎంకే పార్టీ ఆధ్వర్యంలో జరిగే మహానాడు తదితర సభలు ప్రజాందోళనల్లో పార్టీ ప్రముఖులు నేతలు కుటుంబ సమేతంగా పాల్గొనటం ఆనవాయితీగా వస్తుందన్నారు.

డీఎంకేకి ఓటస్తే కరుణానిధి కుటుంబమే అభివృద్ధి చెందుతుందని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారని మండిపడ్డారు. కరుణానిధి కుటుంబం అంటే రాష్ట్ర ప్రజలే అనే విషయాన్ని బీజేపీ నేతలు తెలుసుకోవాలని స్టాలిన్ సూచించారు.

తమిళనాడు రాష్ట్రాన్ని ఐదు దశాబ్దాలుగా ద్రావిడ పార్టీలే పరిపాలిస్తున్నాయని ముఖ్యమంత్రి స్టాలిన్ గుర్తు చేశారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న విషయాన్ని బీజేపీ వంటి ప్రత్యర్థులు నేటికీ గుర్తించకపోవడం గర్హనీయమని తప్పుబట్టారు.

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పాలిస్తున్న రాష్ట్రమైన మణిపూర్లో 50 రోజులకు పైగా కల్లోల పరిస్థితులు నెలకొన్నా ఇప్పటివరకు ప్రధాని అక్కడికి వెళ్లలేదని విమర్శించారు. ఇదే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ లక్షణమని ధ్వజమెత్తారు.

# మీటర్ రీడర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడర్స్ యొక్క సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కెఎస్వి కుమార్ డిమాండ్ చేసారు. ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా మీటర్ రీడర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అన్ని కార్పొరేట్ కార్యాలయం వద్ద ఈ రోజు పెద్ద ఎత్తున ధర్నాలు జరిగాయి. విశాఖపట్నం ఎపిఇపిడిసిఎల్ సిఎండి ఆఫీస్ వద్ద మీటర్ రీడర్లు భారీ ప్రదర్శనగా వచ్చి బ్కెటాయించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 4,500మంది విద్యుత్ స్పాట్ బిల్లింగ్ పనిచేస్తున్నారని వీరికి ఎటువంటి కార్మిక చట్టాలు అమలు కావటం లేదన్నారు.

గతంలో వైఎస్ఆర్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలు సందర్భంగా మీటరు రీడర్స్ విపరీతంగా దోపిడీకి గురి అవుతున్నారని తాము అధికారంలోనికి వస్తే దోపిడీ వ్యవస్థను రద్దు చేసి మీటరు రీడర్స్‌కు సమాన పనికి సమానవేతనం హామీ ఇచ్చారు. కానీ 4సం?రాలు గడిచిన నేటికి హామీలు అమలు చేయకుండా మరింత దోపిడీకి గురిచేస్తున్నారన్నారు. మీటర్ రీడర్లులకు పని దినాల కుదింపు ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని, పాత పద్ధతిలోనే యధావిధిగా 15 రోజులు బిల్లింగ్ అమలు చేయాలని, సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, డోర్ లాక్ పేరుతో జీతాలు కోత విధించవద్దునని, పీస్ రేటు రద్దు చేసి నెలవారీ జీతాలు చెల్లించాలని అర్హతబట్టి విద్యుత్ సంస్థలో విలీనం చేయాలని డిమాండ్ చేసారు. జగన్‌మోహ్మన్‌రెడ్డి ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించకపోతే ఆగస్టు నెలలో బిల్లింగ్ ఆప్‌చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా మీటర్ రీడర్లలను ఐక్యం చేసి ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేసారు.

ఎపిఇపిడిసిఎల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శివారెడ్డి మాట్లాడుతూ మీటర్ రీడర్లపై వేధింపులు ఆపాలని,

ఉద్యోగభద్రత కల్పించాలని జగన్ మోహ్మన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకపోతే తాము బ్రతకలేవమని తెలియజేసారు. మార్కెట్ లో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని మా జీతాలు మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నవిధంగా ఉందన్నారు. అనంతరం సిఎండి గార్కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్స్ నాయకులు ఎల్.రామకృష్ణ, ఆర్.కుమార్‌స్వామి, వి.శ్రీనివాసరావు, డి.క్రాంతికుమార్, నాగబాబు, మల్లేశ్వరరావు మరియు ఇతర డివిజన్‌ల నాయకులతో పాటు పెద్ద ఎత్తున మీటరరీడర్లు పాల్గొన్నారు.

# కన్నీరు పెట్టిస్తోన్న టమాటా..



టమాటా ధరలు చిరుత కంటే వేగంగా పరుగెడుతున్నాయి. పలు చోట్లు కిలో టమాటా రూ.130 నుంచి 150 కూడా పలుకుతున్నాయి. . సాధారణంగా మదనపల్లె మార్కెట్ కు రోజుకు 1500 టన్నుల టమాటా వస్తుంది. గురువారం 700 టన్నుల టమాటా రావడంతో ధర భారీగా పెరిగింది. టమాటా దిగుబడి తగ్గడం.. పలు రాష్ట్రాల్లో వర్షాలకు టమాటా పంటలు దెబ్బతనడంతో ఈ పరిస్థితి ఏర్పాడినట్లు కూరగాయల వ్యాపారులు చెబుతున్నారు.

టమాటాలు మాత్రమే కాదు పచ్చి మిర్చి ధర కూడా పెరిగింది. పచ్చి మిర్చి కిలో రూ.100 నుంచి రూ.120 వరకు పలుకుతోంది. మిగతా కూరగాయల రేట్లు కూడా భారీగా పెరిగాయి. పాలకూర, తోటకూర, గోంగూర, పొన్నగంటికూర, బచ్చల కూర, మెంతికూర, కొత్తిమీర, బచ్చల్ కూర, గంగవెల్లికూరల ధరలు భారీగా పెరిగాయి. కొత్తిమీర, పుదీనా ధరలు కూడా అంతే ఉన్నాయి. , కాకరకాయ రూ. 100, వంకాయ రూ. 80, బీరకాయ రూ.80, క్యారెట్ రూ.80, దొండకాయ రూ.80, ఉల్లిగడ్డ రూ.30, బెండకాయ రూ. 80, అలచంద రూ.80, దోసకాయ రూ.60, గోరుచిక్కుడ రూ. 80 గా ఉన్నాయి. అటు కోడికూర, కోడి గుడ్డు ధరలు కూడా బాగానే ఉన్నాయి.

కూరగాయల రేట్లు పెరగడంతో చాలా మంది వినియోగదారులు కూరగాయలను కొనడం తగ్గిస్తున్నారు కిలో కొనేవారు అర కిలో కొంటున్నారు. టమాటా ధరలు తగ్గాలంటే నెల నుంచి రెండు నెలలు పట్టే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. టమాటా పంట వేస్తే క్రాఫ్ రావడానికి 60 రోజుల సమయం పడుతుందని చెబుతున్నారు. అప్పటి వరకు ధరల మోత తప్పదని హెచ్చరిస్తున్నారు.

మరో వైపు చికెన్, కోడి గుడ్డు రేట్లు కూడా ఎక్కువగానే ఉన్నాయి. కిలో చికెన్ రూ.280 నుంచి రూ.300 ఉండగా.. కోడి గుడ్డు ఒక్కటి రూ.6 నుంచి రూ.7 ఉంది. కూరగాయల ధరలు పెరడంతో చాలా మంది సామాన్యులు పప్పుల వైపు మొగ్గు చూతుపున్నారు. అయితే పప్పుల ధరలు కూడా ఏం తక్కువగా లేవు.

## ఇంటర్నేషనల్ స్కూల్‌లో దారుణం

### విద్యుత్ ఫెన్సింగ్ తగలడంతో



హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్‌లో శుక్రవారం దారుణ సంఘటన జరిగింది. బంజారాహిల్స్‌లో ఉన్న మెరీడియన్ స్కూల్‌లో ఊహించని ప్రమాదం చోటు చేసుకుంది. స్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థికి విద్యుత్ షాక్ తగిలింది. ప్రహరీకి ఉన్న విద్యుత్ ఫెన్సింగ్ తగలడంతో ప్రమాదం జరిగింది. దీంతో తీవ్ర గాయాలైన విద్యార్థిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న విద్యార్థులు హుటాహుటిన స్కూల్‌కు చేరుకున్నారు. స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పేరెంట్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మాజమాన్యంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం లంచ్ టైమ్‌లో ఆడుకుంటుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. గాయపడిన విద్యార్థి హసన్ పాఠశాలలో 11వ తరగతి చదువుతున్నాడు. హసన్ తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంపై ఫిర్యాదు చేశారు. తగతి చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఇదిలా ఉంటే ట్రాన్స్‌ఫార్మర్‌కు సమీపంలో ఐరన్ రాడ్స్ ఉండడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. పూర్తి విచారణ జరిగితే తప్ప ప్రమాదానికి గల కారణాలు ఏంటో తెలిసే అవకాశం లేదు.

## శ్రీ క్షేత్రం లో సంతాన లక్ష్మికి పంచామృత అభిషేకాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రం లో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సంతాన లక్ష్మికి పంచామృత అభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు గావించారు. వేదమంత్రాల నడుమ దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు ,చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా సంతాన లక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# త్వరలోనే అందుబాటులోకి రానున్న ఆటోనగర్

## మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామని, కోడూరు చుట్టుపక్కల ప్రాంతాల యువతకు ఉపాధి కల్పించేందుకు ఇక్కడే ఆటోనగర్ ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే ఇది అందుబాటులోకి రానున్నదిరాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేశారు. అనకాపల్లి మండలం కొత్తకోడూరు, పాతకోడూరు, మర్రిపాలెం గ్రామాలలో గురువారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ గ్రామాలలో గడపగడపకు మంత్రి అమర్నాథ్ వెళ్లి లబ్ధిదారులకు పథకాలను అందజేశారు. గ్రామంలో సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో నాడు నేడు పథకం కింద అభివృద్ధి చేసిన మండల పరిషత్ పాఠశాలను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ స్కూల్లో చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఇదే గ్రామంలో 12 లక్షల రూపాయలతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అంతకుముందు అనకాపల్లి, కోడూరు, కసింకోట,మునగపాక గ్రామాలలోని వివిధ ప్రాంతాలకు రక్షిత మంచినీటిని అందించే వాటర్ హెడ్ ట్యాంక్ ను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. స్థానికులు చెప్పిన సమస్యలను విని వాటికి పరిష్కార మార్గాలు చూపారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం అనకాపల్లి నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యా, వైద్య రంగాలతో పాటు ఈ ప్రాంతానికి పెద్ద ఎత్తున పరిశ్రమలను తీసుకువచ్చిందని చెప్పారు. ఇందులో భాగంగానే కోడూరు సమీపంలోఅతిపెద్ద ఆటోనగర్ ఏర్పాటు చేస్తున్నామని, ఇది పూర్తి అయితే వేలాదిమంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్నిటిని నెరవేరుస్తున్నారని, అందులో భాగంగానే అనకాపల్లి నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ప్రజలకు మేలు చేసిన ముఖ్యమంత్రిజగన్ మోహన్ రెడ్డిని విస్మరించరాదని వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో వైసిపిని గెలిపించి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇష్టకామేశ్వరి ఆలయ దర్శనం సహా పర్యాటక ప్రాంతాల్లో నిషేధం



తూర్పు కనుమల్లో భాగంగా ఉన్న నల్లమల అడవులు దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద అటవీ విస్తీర్ణంలో కలవి. ఈ అడవులు తెలుగు రాష్ట్రాల్లోని కర్నూలు, గుంటూరు, కడప, మహబూబ్‌నగర్, ప్రకాశం జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. దట్టమైన నల్లమల అడవిలో ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలం సహా అనేక ప్రసిద్ధి ఆలయాలున్నాయి. అంతేకాదు దట్టమైన అటవీ ప్రాంతంలో పులుల అభయారణ్యం ఉంది. ఇది దేశంలో ఉన్న పులుల సంరక్షణ కేంద్రంలో ఒకటిగా ప్రసిద్ధిగాంచింది. ఈ అడవులలో చిరుతపులిని తరచుగా చూడవచ్చు. ఎంతో ఆహ్లాదకరమైన టూరిస్ట్ ప్రదేశం నల్లమల అడవిలోని అందాలను వీక్షించడానికి పర్యాటకులు పోటెత్తుతుంటారు. అయితే నల్లమల అటవీలోకి యాత్రికులను నిలిపివేస్తూ ఢిల్లీకి చెందిన పులుల సంరక్షణ సంస్థ ఆదేశాలు జారీ చేసింది. రేపటి నుంచి (01 జులై) నుంచి 30 సెప్టెంబరు 2023 వరకు నల్లమల అటవీ ప్రదేశాలలోని పర్యాటక ప్రదేశాలన్నింటిలోకి ఎంట్రీని నిలిపివేస్తూ జాతీయ పెద్ద పులుల సంరక్షణ సంస్థ ఆదేశాలు జారీ చేసింది. పులులు, వన్య ప్రాణుల కలయిక కాలం (గర్భందాల్చే కాలం) కనుక నాగార్జున సాగర్, శ్రీశైలం పులుల అభయరణ్యలో ఉన్న పర్యాటక ప్రదేశాలన్నింటిలో మానవ సంచారాన్ని మూడు నెలల పాటు నిషేధం విధించింది. అంతేకాదు శ్రీశైలం క్షేత్రానికి వెళ్లిన వారు సమీపంలో ఉన్న ఇష్టకామేశ్వరి అమ్మవారి దర్శనం, నెక్కంటి జంగిల్ రైడ్ ను నిలిపివేశారు.

అధికారులు విధించిన నిబంధనలు అతిక్రమించి ఎవరైనా అడవిలోకి అక్రమంగా ప్రవేశిస్తే ఆంధ్రప్రదేశ్ వన్యప్రాణి సంరక్షణ చట్టం -1972, అటవీచట్టం-1967, జీవ వైవిధ్య చట్టం -2002 ప్రకారం చర్యలు తీసుకుంటామని మార్కాపురం ఫారెస్ట్ డిప్యూటి డైరెక్టర్ విఘ్నేష్ అప్పావ్ హెచ్చరికలు జారీ చేశారు.

# క్యాన్సర్ బాధితురాలికి ప్రధానమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం



**అనకాపల్లి, (విశాఖ సమాచారం):** అనకాపల్లి జిల్లా, పెందుర్తి నియోజకవర్గం ,పరవాడ మండలం, దేశపత్రిపాలెం గ్రామానికి చెందిన రవి కుమార్ సతీమణి జోగేశ్వరి క్యాన్సర్ చికిత్స కోసం ప్రధానమంత్రి సహాయ నిధి నుండి మూడు లక్షల రూపాయలను అనకాపల్లి ఎంపీ డాక్టర్ బివి సత్యవతి శుక్రవారం అందజేశారు. గత రెండు సంవత్సరాలుగా యోగేశ్వరి బాధపడుతు వైద్య చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ ని బాధితులుఆర్థిక సహాయం కొరకు విన్నవించుకున్నారు. వెనువెంటనే స్పందించిన ఎంపీ ప్రధానమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య నిమిత్తం కొరకు ఈ మొత్తాన్ని మంజూరు చేసి రవికుమార్ కి అందజేశారు.

# జిల్లా పర్యావరణ ప్రణాళికను పంపండి



**విజయనగరం:** జిల్లాకు చెందిన రివైజ్డ్ పర్యావరణ ప్రణాళికను అన్ని శాఖల వారు శనివారం సాయంత్రం లోగా జిల్లా కాలుష్య నియంత్రణ అధికారికి పంపించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. పాత జిల్లాల ప్రణాళికను గతంలో సమర్పించడం జరిగిందని అయితే జిల్లాల పునర్విభజన అనంతరం కొత్త ప్రాంతాలు చేరడం, పాతవి మారడం జరిగినందున తాజాగా తయారు చేసి మార్పులు ఉంటె చేర్చి, లేని యెడల యధాతధంగా అదే ప్రణాళికను పంపాలని ఆదేశించారు. జిల్లా స్థాయి ప్రణాళికలతో రాష్ట్ర స్థాయి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం తన ఛాంబర్ లో జిల్లా పర్యావరణ ప్రణాళిక పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.

పర్యావరణ పరిరక్షణకు గతంలో తయారు చేసిన ప్రణాళికలకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రణాళిక అమలులో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సీరియస్ గా ఉంటుందని, లోపాలుంటే టేన్యుర్ తర్వాత కూడా నోటీసు లను జారీ చేస్తుందని తెలిపారు. ఈ ట్రిబ్యునల్ కు కోర్ట్ కు ఉండే అధికారాలు ఉంటాయని, కావున తప్పనిసరిగా ప్రణాళిక లో పేర్కొన్న అంశాలను అమలు చేసి తీరాలని స్పష్టం చేసారు. మున్సిపాలిటీ లలో తడి చెత్త, పొడి చెత్తల నిర్వహణ, డ్రైనేజ్ నిర్వహణ మెరుగు పడాల్సి ఉందని, అదే విధంగా పంచాయతీలలో కూడా ప్లాస్టిక్ వేస్ట్ నురీ సైక్లింగ్ కు పంపాలని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ లలో, పంచాయతీలలో పర్యావరణ పరిరక్షణ లో భాగంగా జరుగుతున్న కార్యక్రమాల పై ఆరా తీసారు.

ఈ సమావేశం లో పిసిబి ఈ ఈ బి.సరిత, ఎ.ఈ బీనా లహరి, జిల్లా వైద్య ఆరోగ్య సఖధికారి డా. భాస్కర రావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.పద్మ లీల, డిసిహెచ్ ఎస్ డా. నాగభూషణ రావు, జిల్లా అటవీ శాఖాధికారి వెంకటేశ్వర రావు, ఆర్.డబ్లు.ఎస్. ఎస్.ఈ ఉమా శంకర్ , మున్సిపల్ కమీషనర్లు, డివిజినల్ పంచాయతి అధికారి మోహన్ రావు, పరిశ్రమల శాఖ, భూగర్భ జల శాఖ, పోలీస్, ట్రాన్స్పోర్ట్, మైనింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఎలక్ట్రీషియన్ ఉపాధి శిక్షణ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నేషనల్ అకాడమీ ఆఫ కన్స్ట్రక్షన్ (నేక్) ద్వారా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారు నిరుద్యోగ యువతకు ఉపాధి కొరకు అసోసియేట్ ఎలక్ట్రీషియన్ కోర్సులో ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకంలో ఉచిత శిక్షణ ఉపాధి కల్పనకు దరఖాస్తులు కోరుతున్నట్లు నేక్ సహాయ సంచాలకులు ఎస్ వి ఎస్ ఎస్ రవికుమార్ తెలిపారు. పదవ తరగతి పాసై 15 నుండి 45 సం. లు వయసు గల యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. శిక్షణ మాకవరపాలెంలో జరుగుతుందని, స్టేషనరీ ఉచితంగా ఇస్తారని, రెసిడెన్షియల్ పద్ధతిలో ఉంటుందని తెలిపారు. శిక్షణానంతరం సంబంధిత రంగంలో ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. శిక్షణకు ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు 7780275922 లేదా 9394885164 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

# నేడు జాతీయ వైద్య దినోత్సవం

**ప్రశ్న: డాక్టర్స్ డే ఎందుకు జరుపుకుంటారు ?**

సాధారణ వైద్యునిగా జీవితాన్ని ప్రారంభించి, పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలందించి, భారత రత్నఅవార్డును స్వీకరించిన బిసి రాయ్ జయంతిని జాతీయ వైద్య దినోత్సవంగా జరుపుకుంటారు.సమాజానికి వైద్యులు చేస్తున్న సేవను పురస్కరించుకుని ఆ రోజున అన్ని రంగాల వారు వైద్యులకు కృతజ్ఞతలు తెలపడం సాంప్రదాయం .

**బిసి రాయ్ గురించి చెప్పండి ?**

ఆయన పూర్తి పేరు బిధాన్ చంద్రరాయ్. ఆయన 1882 జూలై 1వ తేదీన బీహార్ రాష్ట్రం పాట్నాలోని బంకిపూర్లో జన్మించారు. 1905లో ఎం ఎస్, అటు పిమ్మట ఎం డి కూడా పూర్తిచేశారు.తరువాత లండన్లోని సెయింట్ బార్త మియా అనే వైద్యసంస్థలో ప్రవేశించాడు.రెండేళు వ్యవధిలో లండన్లోని ఎం ఆర్ సి పి, ఇంగ్లాండ్లోని ఎఫ్ ఆర్ ఎస్ పరీక్షల్లో కూడా ఉత్తీర్ణులయ్యారు. 1911లో ఆయన స్వదేశానికి తిరిగి వచ్చారు. కలకత్తా మెడికల్ కాలేజీలోను,తరువాతకార్మైకల్ మెడికల్ కాలేజీలోను ఉపాధ్యాయునిగా పనిచేసారు.

**బిసి రాయ్ జీవితకాలంలో ఏం సాధించారు ?**

జాధవ్ పూర్ క్షత్రియ ఆసుపత్రి, చిత్తరంజన్ సేవాసదన్, ఆర్ జి ఖారెమెడికల్కాలేజీ, కమలానెహ్రూ కాలేజీ, విక్టోరియా ఇనిస్టిట్యూట్, చిత్తరంజన్ క్యాన్సర్ ఆసుపత్రిలను స్థాపించి అనేక సేవలను అందించారు.1926లో స్త్రీలకోసం చిత్తరంజన్ మహిళా శిశు సేవాసదనను ప్రారంభించారు.1922 నుండి 1929 వరకు కలకత్తా మెడికల్ జర్నల్ కు ఎడిటర్గా వ్యవ హరిం చారు. 1929లో ఆల్ ఇండియా వైద్య పరిషత్ మహాసభలకు ప్రెసిడెంట్ గా పని చేసారు. 1942లో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు ప్రెసిడెంట్ అయ్యారు. ఆ తరువాత ఖరగ్పూర్లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)ని ప్రారంభించారు. టాగూర్ శతజయంతి సంవత్సరాన్ని పురస్కరించుకుని రవీంద్రభారతి యూనివర్సిటీని స్థాపించారు.1952లో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు.1961 ఫిబ్రవరి 4వ తేదీన భారతరత్న పురస్కారం సాధించారు.

**సమాజంలో డాక్టర్ల (ఐఎంఏ) పాత్ర ఏమిటి ?**

సమాజానికి సాధ్యమైనంత సేవ చేయడం వైద్యుల ప్రధాన విధి .అధునాతన వైద్య రంగంలో అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాన్య ప్రజలకు అందుబాటులోకి తేవడం .పబ్లిక్ హెల్త్ ,వైద్యవిద్య మెరుగుపరిచేందుకు కృషి చేయడం .విధి నిర్వహణలో చురుగ్గా చిత్తశుద్ధితో వ్యవహరించి వైద్యుల యొక్క గౌరవం మెరుగుపరచడం.

**ప్రభుత్వం వైద్యులకు ఎటువంటి వాతావరణం కల్పించాలి?**

ఏ ప్రభుత్వమైనా విద్య వైద్యం ఉపాధి సర్వీసులుబాగా అందించగలిగితే ప్రజల దృష్టిలో ఆ ప్రభుత్వానికి గొప్ప ఆదరణ ఉంటుంది.వైద్యుడు నుంచి సాధ్యమైనంత సేవలు అందుకోవడం మంచిదే గాని విధి నిర్వహణలో వైద్యులను ఒత్తిడికి గురి చేయడం మాత్రం సమంజసం కాదు.దేశవ్యాప్తంగా 70% వైద్య సేవలు ప్రైవేటు రంగంలో అందుతుంటే 30% సేవలు ప్రభుత్వ రంగం నుంచి లభ్యం అవుతున్నాయి .ఒక వ్యక్తి మంచి వైద్యుడిగా ఎదగాలంటే ఉన్నత విద్య అభ్యసించడంతోపాటు ఇన్ఫ్రాస్ట్రక్చర్ కూడా అభివృద్ధి చేసుకోవాలి .అటువంటి వైద్యులను తగిన రీతిలో ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన బాధ్యత ఉంది. వైద్యులకు వత్తిడిలేని వాతావరణం కల్పించాలి. ముఖ్యంగా డాక్టర్లు, రోగుల మధ్య నమ్మకం కీలకం. ఆ నమ్మకాన్ని కలిగించేవిధంగా డాక్టర్లు, రోగులు, సమాజం వ్యవహరించాలి. ఈ విషయంలో మీడియా ప్రతినిధులు సహకరించాలి.

**ప్రభుత్వం నుండి మీరు ఏం ఆశిస్తున్నారు?**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ద్వారా వైద్యుల సంక్షేమానికి సౌభ్రాతృత్వానికి మంచి బాటలు వేయాలి . వైద్యులను ఇబ్బంది పెట్టకుండా ఐదు సంవత్సరాలకు ఓసారి సింగిల్ విండో విధానాన్ని అమలు చేస్తే బాగుంటుంది .20 బెడ్స్ తో ఉండే ఆసుపత్రులు మరియు క్లినిక్‌లకు వివిధ నిబంధనల నుంచి మినహాయింపు ఇస్తే బాగుంటుంది. చిన్న చిన్న పట్టణ ప్రాంతాలలో 20 బెడ్స్ లోపు ఉండే సింగిల్ స్పెషాలిటీ ఆసుపత్రులకు ఆరోగ్య శ్రీ సదుపాయం కల్పిస్తే బాగుంటుంది.

**వైద్యులపై తీసుకునే చర్యలు గురించి మీరు ఏం చెప్పాలనుకుంటున్నారు ?**

దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 2008లో దేశంలోనేమొట్టమొదటిసారిగా వైద్యులపై, ఆసుపత్రులపై దాడుల నిరోధానికి చట్టంతీసుకువచ్చారు. తర్వాత 14 రాష్ట్రాల్లో ఇదే విధమైన చట్టాన్ని తీసుకురావడంజరిగింది. అయితే అప్పట్లో మన రాష్ట్ర చట్టంలో నేరారోపణ రుజువైన వారికి



మూడు ఏళ్ల కారాగార శిక్ష పొందుపరచడం జరిగింది. ఈ చట్టం ప్రకారందోషులకు బెయిల్ ఇవ్వడానికి వీలు లేని విధంగా అరెస్ట్ చేయడానికి అవకాశంఉండేది. అయితే 'ఏపీ పోలీస్ మాన్యువల్'లో ప్రస్తుతం ఏడు సంవత్సరాలకనీస కారాగార శిక్ష పడే ఆరోపణ ఉన్న వారిపై మాత్రమే నాన్ బెయిలబుల్ అరెస్టు చేయడానికి అవకాశం ఉంది.అందువల్ల ప్రస్తుతం ఉన్న ఆంధ్రప్రదేశ్ వైద్య రక్షణ చట్టంలో సవరణలు చేసికనీస కారాగర శిక్ష ఏడేళ్లకు మార్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను

బయో మెడికల్ వేస్ట్ డిస్పోజబుల్ ఏజెన్సీ విధించే రుసుముల నిర్ధారణ కమిటీలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌ను భాగస్వామ్యం చేయాలి. ఫైర్ ఎన్ఓసి నిబంధనలు ఇప్పటికే దేశంలో నేషనల్ బిల్డింగ్ కోడ్ ప్రకారం 15 మీటర్ల ఎత్తు లోపు ఉన్న ఆసుపత్రులకు మినహాయింపు ఇచ్చింది. మన రాష్ట్రంలో కూడా దానిని అమలు చేయాలి. దేశ స్వాతంత్ర్యం అనంతరం వైద్యులు వినియోగదారుల చట్టం పరిధిలో ఉండేవారు కాదు. ఇటీవల వారిని వినియోగదారుల చట్టం పరిధిలోకి తీసుకువచ్చిన నేపథ్యంలో సరయిన కారణాలు ఉన్నా లేకున్నా వారిపై కోర్టులో కేసులు వేస్తున్నారు. మెడికల్ నెగ్లిజన్స్ గురించి సరైన అవగాహన లేకపోయినందువలన ఇలా జరుగుతోంది. సెక్షన్ 304 ఎ వైద్యులకు వర్తించకుండా చేయాలి.

ఎక్స్పర్ట్ వైద్యుల కమిటీ తప్పుజరిగినట్లు నిర్ధారిస్తే అటువంటి వారికి శిక్ష విధించడం న్యాయం.

**ప్రభుత్వం నుండి ఇంకా ఏం కోరుకుంటున్నారు?**

రాను రాను అనేక నిబంధనలు విధించడం వలన వైద్యులు వారి ప్రధాన విధి అయిన వైద్యం కంటే ప్రభుత్వం చెప్పే రికార్డులు మెయింటైన్ చేసేందుకు ఎక్కువ సమయం వెచ్చించాల్సి వస్తోంది. కాబట్టి ఆ నియమ నిబంధనలు తగ్గించాలి. సాధారణంగా రోగులు రోగం ముదిరిన తరువాత ఆసుపత్రికి వైద్యం చేయించుకునేందుకు వచ్చే నేపథ్యంలో అనారోగ్య రీత్యా మరణాలు సంభవిస్తాయి. దానికి కారణం వైద్యుడే అని అనడం సమంజసం కాదు. కొన్నిసార్లు సహజ మరణాలు కూడా ఉంటాయి. దానిని రాద్ధాంతం చేసి వైద్యుని నిర్లక్ష్యంగా చూపడం తప్పు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో వైద్యులు మనశ్శాంతిగా చిత్తశుద్ధితో వైద్యం చేయాలంటే అవసరమైన మేరకు నిబంధనల్లో సడలింపు చేయడమో మినహాయించడమో చేయాలి

ఈ రోజు సమాజంలో వైద్యులు కీలకపాత్ర పోషిస్తున్నారు. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల్లో 1700 శాఖల్లో 3,50,000 మంది సభ్యులున్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సమాజంలో ప్రధానభూమిక పోషిస్తోంది. ఇంత పెద్ద అసోసియేషన్ దేశంలో ఇదొక్కటే.

**వైద్యుడి నిజజీవితం ఎలా ఉంటుంది?**

సుమారు 20సంవత్సరాల పాటు జీవితంలో ఇతర అంశాలను అన్నింటినీ వదులుకొని రాత్రిపగలు శ్రద్ధతో చదివి వైద్య విద్య పూర్తిచేసి ఎన్నో ఆశలతో వైద్యవృత్తిలోకి అడుగుపెడితే సమస్యలు చుట్టుముడతాయి. ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి చక్కటి ప్రాక్టీసు చేయడానికి వస్తే ఎంతో ఒత్తిడితో కూడిన వాతావరణం సమాజంలో నెలకొని ఉంది. జాతీయ ఆరోగ్యపథకాల అమలులో వైద్యుల పాత్ర కీలకం. వైద్యోనారాయణో హరి అనే పరిస్థితి నుండి వైద్యుడు ఎక్కడ దొరికితే అక్కడ హింసిద్దాం అని ఆలోచిస్తే పరిస్థితులు ప్రతికూలంగా మారతాయి. కరోనా సమయంలో ఎంతోమంది వైద్యులు తమ ప్రాణాల్ని పణంగా దేశవ్యాప్తంగా సేవలందించారు. అటువంటి వైద్యులను హింసించడం, ఒత్తిడికి గురిచేయడం ఎంతవరకు సమంజసం. గతంలో బ్రతకలేక బడిపంతులు అనే వారు ఇప్పుడు విధిలేక వైద్యుడు అనే పరిస్థితులు నెలకొన్నాయి. ఎక్కువమందికి ఉండే అపోహ ఏమిటంటే వైద్యులు అంటే ఎక్కువ సంపాదిస్తారు అని, కానీ నిజానికి కేవలం 10 నుండి 15 శాతం మంది మాత్రమే వైద్యులు ఉన్నతంగా సంపాదిస్తే 85 శాతం మంది వైద్యులకు బ్రతుకుబండి లాగడం కష్టంగా ఉంది. 30 ఏళ్ల క్రితం ఎటువంటి వత్తిడి లేకుండా వైద్యుడు తన విధిని నిర్వర్తించేవాడు. కానీ ప్రస్తుతం సమాజంలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. వైద్యునికి,సమాజానికి,రోగికి మధ్య సానుకూల వాతావరణంలోపిస్తే సమీప భవిష్యత్తులో రోగులకు ఎమర్జన్సీ సర్వీసులు అందించేందుకు ఏ వైద్యుడు ముందుకురాడు.

**జాతీయ ఐఎంఏ డిమాండ్స్ ఏమిటి?**

వైద్యుల రక్షణ చట్టం, ఇండికల్ మెడికల్ సర్వీసెస్ మెరుగుపరచాలి. అలోపతి ,హోమియో పతి,ఆయుర్వేద విభాగాలను వేర్వేరుగా పరిగణించాలి. దేశవ్యాప్తంగా వైద్య విద్యార్థులను, జూనియర్ డాక్టర్లను, గవర్నమెంట్ డాక్టర్లు, ప్రయివేటు డాక్టర్లును, పారా మెడికల్ సిబ్బందిని అందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి ఐఎంఏను మరింత పటిష్టం చేస్తాం.

**ప్రభుత్వం ఐఎంఏకు ఎటువంటి ప్రాధాన్యత ఇస్తే బాగుంటుంది?**

ప్రభుత్వం ఇటీవల కాలంలో అన్ని రంగాల వారికి సముచిత స్థానం కల్పిస్తోంది. దానిలో భాగంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుని ఆరోగ్య సలహాదారుగా నియమిస్తే బాగుంటుంది. రాజకీయాల్లో ఉంటే ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు, అసోసియేషన్‌లో ఉన్న వైద్యసభ్యులకు మేలు కలుగుతుంది. ఇదే నేపథ్యంలో టీచర్లకు, గ్రాడ్యుయేట్లకు ఏ విధంగా అయితే శాసనమండలిలో స్థానం కల్పించారో సమాజంలో కీలకపాత్ర పోషిస్తున్న వైద్యులకు కూడా శాసనమండలిలో చోటు కల్పిస్తే బాగుంటుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరుకుంటున్నాను. ప్రభుత్వ వైద్యులకు ఇచ్చే జీతాలను పెంచాలి. నిర్ణీత సమయానికి పదోన్నతుల కల్పించాలి. ప్రభుత్వ వైద్యులను బయోమెట్రిక్ విధానంనుండి మినహాయించాలి. అవసరమైన మేరకు సదుపాయలను కల్పించాలి. వైద్యులను సమాజంలో బలమైన సామాజిక వర్గంగా ప్రభుత్వం గుర్తిస్తే ఇటు వైద్యులకు, అటు ప్రభుత్వానికి, ప్రజలకుకూడా బంగారు బాట పడుతుందని అనడంలో అతిశయోక్తి లేదు

..........గురుప్రసాద్

# వివాహిత ప్రాణం తీసిన మిస్డ్ కాల్ పరిచయం..

ఆమెకు పెళ్లైంది.. ఓ ప్రైవేట్ కళాశాలలో పని చేస్తోంది.. ఈ క్రమంలో ఓ వ్యక్తి మిస్డ్ కాల్ ఇచ్చాడు. దానికి రిప్లై ఇచ్చినందుకు.. ఆమెను మాటల్లో పెట్టి పరిచయం పెంచుకున్నాడు. అనంతరం తన కోరిక తీర్చమంటూ వేధింపులకు పాల్పడ్డాడు. దీంతో అతని వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ షాకింగ్ ఘటన వరంగల్ కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ లోని కరీమాబాద్ ప్రాంతానికి చెందిన ఆకుతోట సౌజన్య హంటర్ రోడ్ లోని ఓ ప్రయివేటు కాలేజీలో జాబ్ చేస్తుంది. గత కొన్ని రోజుల క్రితం ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన తిరుపతి నుంచి ఆమెకు మిస్డ్ కాల్ వచ్చింది.. దీంతో ఆమె దానికి రిప్లై ఇచ్చింది. ఆమెను మాటల్లో పెట్టిన తిరుపతి.. ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. అనంతరం సౌజన్యను లోబర్చుకోవడానికి స్కెచ్ వేశాడు.. సౌజన్య మంచి తనాన్ని అదునుగా భావించిన.. తిరుపతి ఆమెను లొంగ తీసుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశాడు. అందులో భాగంగా ఆమె ఫోన్ ట్రాప్ చేసి.. తన కోరిక తీర్చమని వేధించాడు. లేకపోతే తన భర్తకు, బంధువులకు ఫోన్ చేసి కాపురంలో చిచ్చు పెడతానని బెదిరించాడు. ఈ వేధింపులు కాస్త తీవ్రమవ్వడంతో సౌజన్య ఇక భరించలేక బుధవారం ఇంట్లోని సంపులో దూకి ఆత్మహత్యకు యత్నించింది.

గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. కానీ ఫలితం దక్కలేదు.. ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సౌజన్య మృతి చెందింది. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు స్థానిక మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పోలీస్ కమిషనర్ Dr. సి.యం త్రివిక్రమ వర్మ, ఐ.పి.ఎస్., వారి ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది , జూన్ 29 న ఇసుక, మద్యం, NDPS కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో NDPS నందు ఒక కేసు నమోదు చేసి, ఒకరిని అరెస్టు చేసి 01 కేజీ 100 గ్రాముల గంజాయిని సీజ్ చేయడం జరిగినది.

నగరంలో పలు ప్రాంతాలలో 44 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన తరగతులు నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలను, పార్సెల్ గోడౌన్లను మరియు షాపులను తనిఖీ చేశారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 58 మందిపై కేసులు నమోదు చేశారు.

నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 41 కేసులు నమోదు చేయబడ్డాయి, ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు 2556 నమోదు చేశారు. ఆటో వయోలెషన్ కేసులు 155 నమోదు చేశారు.

నగర సి.పి గారి ప్రత్యేక ఆదేశాలతో నగరంలోని మహిళలకు, విద్యార్థినులకు మరియు ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పిస్తూ 38 మందితో దిశ యాప్ డౌన్లోడ్ చేయించారు.

నగర పోలీసులు వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం,దిశా పెట్రోలింగ్,బీచ్ సాండ్ బందో బస్త నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు.

మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్,లోన్ యాప్స్,ఓటిపి ఫ్రాడ్స్ మరియు తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

నగరంలో పెదగంట్యాడ, గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికులు వారి సమస్యల కై పోర్టు యాజమాన్యంకి వ్యతిరేకంగా చేపడుతున్న ఆందోళనలు సామరస్య వాతావరణం లో జరిగే విధముగా, తే.దే.పా పార్టీ నగరంలో చేపడుతున్న బస్సు యాత్ర ప్రశాంతంగా జరిగేలా, జులై 02,03 తేదీలలో జరగనున్న సింహాచలం దేవస్థానం గిరి ప్రదక్షిణ ఎటువంటి అపశ్రుతులు జరగకుండా నగర పోలీసులు ప్రణాళిక తో పటిష్ట బందోబస్తు చర్యలు ఏర్పాటు చేయడం జరిగినది.

## జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభం... ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అదీప్

**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం మండల కేంద్రమైన పరవాడ సచివాలయం నుంచి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో హేమ సుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్, జడ్పిటిసి పిఎస్ రాజు, జగనన్న సురక్ష ఇన్చార్జి కొటాన రాము విచ్చేస్తున్నారు. ముఖ్యంగా ప్రజల యొక్క ఆధార్, బర్త్ , డెత్, ఆదాయ, మ్యారేజ్, కుటుంబ సభ్యుల మొదలగు ధ్రువ పత్రాలను వాలంటీర్ సర్వే ప్రకారం సమస్యలు ఉన్న వ్యక్తులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. మండలములో ఈ కార్యక్రమానికి రెండు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక బృందం ఎంపీడీవో, మరొక బృందం తహసిల్దార్ పర్యవేక్షిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గృహ సారథులు, సర్పంచ్, ఎంపీటీసీలు తప్పక హాజరు కావాలని కోరారు.

# ఎటువంటి సమస్యనైనా "జగనన్న సురక్ష" ద్వారా పరిష్కరిస్తాం



**మాడుగుల:** జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణకు ప్రతి మండలానికి రెండు అధికార బృందాలను ఏర్పాటు చేశామని, ఎంపిడిఓ పర్యవేక్షణలో ఒక బృందం, ఎమ్మార్వో పర్యవేక్షణలో మిగిలిన అధికారులతో మరో బృందం ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కొక్క బృందం వారికి కేటాయించిన గ్రామాల్లో ప్రతిరోజు ఐదు నుంచి ఆరు గంటలు సచివాలయంలో కూర్చుని సమస్యను పరిష్కరిస్తారని, మాడుగులలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ముత్యాల నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ప్రజల యొక్క అవసరాల కోసం ఏర్పాటు చేసిందని, అధికారులు తమ గ్రామాల్లో పర్యటించినప్పుడు ప్రజలు సామూహికంగా వారి సమస్యలను పరిష్కరించుకోవాలని అధికారుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని, సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసే శిబిరాలను ప్రజలందరూ వినియోగించుకుని సమస్యల పరిష్కారం చేయించుకోవాలని, రాజకీయ, వర్గాలకు అతీతంగా చేస్తున్న ఈ కార్యక్రమం ప్రజల మంచి కోసమేనని, భూ సమస్యలు మొదలు ప్రధాన్యమైన ఏ సమస్య అయినా పరిష్కారం లభిస్తుందని ఆయన అన్నారు. పలు గ్రామాల్లో సిసి రోడ్లు, తారు రోడ్లు వేసిన ఘనత తమదేనని తెలిపారు. గిరిజన గ్రామాలు సైతం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేశామని నీటి సదుపాయాల కొరకు అవసరమైన చోటల్లా వాటర్ ట్యాంకులు ద్వారా మంచినీటిని అందిస్తూ పైప్ లైన్లు, బోర్ వెల్ వేస్తున్నామని గ్రామ గ్రామానికి అనుసంధానం చేసే రోడ్ల నిర్మాణం శరవేగంగా సాగుతుందని, అర్హులైన వారికి సంక్షేమ పథకాన్ని అందిస్తున్నామని, ఇల్లు నిర్మాణం చేపట్టిన వెంటనే సిమెంటు, ఐరన్ అందిస్తున్నామని వైసిపి ప్రభుత్వం చేస్తున్న మంచి పనిని గ్రామాల్లో తేటతెల్లమవుతుందని ప్రజలకు ఇంత మంచి చేస్తున్న ముఖ్యమంత్రి పది కాలాలపాటు చల్లగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ , మండలపార్టీ అధ్యక్షులు, ఎంపీపీ పాల్గొన్నారు.

# పవన్‌ను చేస్తున్న ప్రయత్నాలతో జాగ్ర పడుతున్న వైసీపీ నేతలు



మొన్నటిదాకా వైసీపీ దృష్టిలో ఆయనో గెస్ట్ పొలిటిషియన్. ఎప్పుడన్నా అలా చుట్టపుచూపుగా వచ్చిపోతుంటారని పవన్ కల్యాణ్‌ని టార్గెట్ చేసేది అధికారపార్టీ. పవన్ కల్యాణ్‌కో ఎజెండానే లేదని దుమ్మెత్తిపోసేది. కానీ ఇప్పుడు వారాహి రోడ్డెక్కింది. అలావచ్చి ఇలా వెళ్లిపోలేదు జనసేన అధ్యక్షుడు. పక్కా ప్లాన్‌తో రూట్‌మ్యాప్ వేసుకున్నారు. గోదావరి జిల్లాలపై ప్రధానంగా ఫోకస్ పెట్టారు. ఒక్క ఛాన్స్ ప్లీజ్ అంటున్నారు. ఆవేశంగా ప్రసంగిస్తున్నా ఆచితూచి పంచ్‌లు వేస్తున్నారు. పాత అనుభవాలతో ఈసారి మరింత జాగ్రత్తపడుతున్నారు. 2019 ఎన్నికల్లో పోటీచేసిన రెండుచోట్లా ఓడిపోయారు పవన్‌కల్యాణ్. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఓటమిని మర్చిపోలేదాయన. అందుకే ఈసారి గోదావరి జిల్లాలపై గట్టిగా దృష్టిపెట్టారు. వైసీపీ నేతలను టార్గెట్ చేసుకుంటున్నారు. వ్యక్తిగతంగా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతను ఎత్తిచూపుతున్నారు. గతంలో పవన్‌కల్యాణ్ ప్రతీ డైలాగ్‌కీ వైసీపీనుంచి రియాక్షన్ వచ్చేది. ఆయన ఒకటంటే వైసీపీ నేతలు నాలుగనేవారు. పవన్‌కల్యాణ్‌కి కౌంటర్లిచ్చేందుకు పోటీ పడేవారు. కానీ ఈసారి అధికారపార్టీ నేతల్లో అంత దూకుడు కనిపించడం లేదన్న చర్చ జరుగుతోంది. కాపు సామాజికవర్గానికి దగ్గరయ్యేందుకు పవన్‌కల్యాణ్ చేస్తున్న ప్రయత్నాలతో వైసీపీలోని ఆ వర్గంనేతలు.. కొంచెం జాగ్రత్తపడుతున్నారు.

# తనపై వచ్చిన ఆరోపణలు సత్యదూరం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ స్థలాన్ని అక్రమంగా కాజేసామని తనపై కొందరు చేసిన అభియోగాలు సత్య దూరమని వైసిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి అన్నారు . శుక్రవారం ఇక్కడ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ ముఖ్య అనుచరుడునని చెప్పి జీవీఎంసీ అధికారులు తనకు ఎనిమిది వందల గజాల విస్తరణ రాసారని ఆరోపించారని అలాగే అర సెంటు అనగా 24 చదరపు గజములు విస్తీర్ణం గల స్థలమును కోర్ట్ ఆర్డర్ తీసుకుని వచ్చి ఎనిమిది వందల చదరపు గజాల జీవీఎంసీ భూమిని కాజేసినట్టు, 1991 సంవత్సరం నుండి తను ఆ భూమిపై పావులు కదిపినట్టు తనపై ఆరోపణలు చేశారని ఇవన్నీ తన ప్రతిష్టను దెబ్బతీయడానికి చేస్తున్న పన్నాగ మేనన్నారు. 1991 సంవత్సరానికి తన వయస్సు



ఆరేడు సంవత్సరములు ఉంటుందని అటువంటిది అప్పటినుండి ఆ భూమిపై తన కన్నేసానని ఆరోపించడం లో ఎంత నిజం ఉందని అన్నారు. గాంధీ నగరంలో తన స్వార్జితంగాకొనుగోలు చేసిన భూమిని కాజేసానని చేస్తున్న ఆరోపణలు అవాస్తవమన్నారు. 2013లో తాడిమెట్ట గిరిజాకుమారి వారి కుటుంబ సభ్యులు ఈ స్థలాన్ని అమ్మకం పెట్టగా అప్పటి విలువ ప్రకారం తను తన మిత్రులు నగదు చెల్లించి 532 చదరపు గజాలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నామన్నారు. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గిరిజాకుమారి వారి కుటుంబ సభ్యులు సంపూర్ణ హక్కుదారులు అని నిర్ధారిస్తూ పేపర్ ముఖంగా సమాధానం ఇచ్చారన్నారు. ఈవిషయమై ఈ ఏడాది మే 6న ఆర్టిఐ యాక్ట్ ప్రకారం సమాచారం పై పత్రికా ముఖంగా విషయాన్ని తెలియపరచారన్నారు. 2014లో తను తను మిత్రులు ఈ స్థలాన్ని కొనుగోలు చేయగా తన పేరున తన మిత్రుల పేరున ఇంటి పన్ను మార్పు చేశారన్నారు. రెండు 14 లో ఇంటి నిర్మాణం కొరకు, జి ప్లస్ త్రీ నిర్మాణం కొరకు తమ జీవీఎంసీ కి దరఖాస్తు చేయగా 2014 తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే అనుమతులు ఇచ్చారన్నారు. 2017 లో తిరిగి దీన్ని రెన్యువల్ చేశామన్నారు. 2022లో తమ మిత్రులు తమ వాటాన్ని కూడా తనకు విక్రయించి రిజిస్ట్రేషన్ చేశారన్నారు. నూతన బిల్డింగ్ నిర్మాణం కొరకు జీవీఎంసీ కి దరఖాస్తు చేయగా ఈ ఏడాది ఫిబ్రవరి 3న బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ చేశారన్నారు. ఈ వ్యవహారంలో మంత్రి గుడివాడ అమర్నాథ్ కి గాని వైయస్సార్ పార్టీకి గాని ప్రభుత్వానికి ఏమైనా సంబంధం ఉందా అని ప్రశ్నించారు. వాస్తవాలు పూర్తిగా తెలుసుకోకుండా తమపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదని తమ పరువు ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు. వాస్తవాలు తెలుసుకొని అభియోగాలు చేయాలని ఆయన కోరారు

# ఏ పి టీ ఎఫ్ వ్యవస్థాపకులు సింగరాజు రామకృష్ణయ్య జయంతి (జూలై 1)

సింగరాజు రామకృష్ణయ్య ప్రముఖ ఉపాధ్యాయుడు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపిటిఎఫ్) పేరుతో ఒక సంస్థను స్థాపించారు .

ప్రకాశం జిల్లా కనిగిరి తాలూకా తలకొండపాడు గ్రామంలో సింగరాజు రామకృష్ణయ్య జూలై 1, 1911 న జన్మించారు. తన ఏడవ ఏటనే తల్లిని కోల్పోయి చిత్తూరు జిల్లా కాళహస్తి లో ఉన్న పెత్తల్లి గారింటికి చేరారు. అక్కడే ప్రాథమిక పాఠశాలలో 3 వ తరగతిలో ప్రవేశించారు. పెద్దన్న అండతో ఎస్.ఎస్.ఎల్.సి వరకు చదువు పూర్తి చేశారు. విద్యార్థి దశలో తన చురుకుదనం, కుశాగ్రబుద్ధితో ఉపాధ్యాయుల, తోటి విద్యార్థుల అభిమానం చూరగొని తరగతి నాయకుడయ్యాడు. వార్షికోత్సవాల సందర్భంలో జరిగిన ఆంగ్లవ్యాస రచన, పద్య పఠనం పోటీలలో ప్రథమ బహుమతి సాధించారు.

పెద్దన్న జాతీయవాది, స్వాతంత్ర్యోద్యమ అభిమాని కావడంతో వారి ప్రభావంతో ఖద్దరు వస్త్రధారణ చేశారు. గాంధీజీ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా సాగిన విదేశీ వస్త్ర బహిష్కరణ చేశారు. మద్యపాన వ్యతిరేక ప్రచారం, కల్లు దుకాణాల వద్ద పికెటింగ్ వగైరా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా యవ్వనం తొలిదశలోనే దేశభక్తిని అలవరచుకొని స్వచ్ఛందం సేవకుడుగా పరిణామం చెందారు.

వారిది బీద కుటుంబం కావటంతో పై చదువులకు వెళ్లలేక నెల్లూరు సెకండరీ గ్రేడ్ ట్రైనింగ్ స్కూలులో ప్రవేశించారు. తన క్రియాశీలత వల్ల ఉపాధ్యాయుల, తోటి విద్యార్థుల గుర్తింపు పొందడమే కాక టీచర్ ప్యూపిల్ లీడర్స్ అసోషియన్ లీడర్ గా ఎన్నికై పలు కార్యక్రమాల్లో పాల్గొని వారికి అభిమానపాత్రుడయ్యాడు.

ఉపాధ్యాయ శిక్షణ అనంతరం 1931 లో కాళహస్తి తాలూకా మోదుగుపాలెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా నియామకమైనారు. తర్వాత నెల్లూరు జిల్లాకు వచ్చి, 1933 లో పామూరు జిల్లా బోర్డు పాఠశాలలో ఉపాధ్యాయునిగా చేరారు. అక్కడ నుండి పాతకమూరు, దర్శి పాఠశాలల్లో 1947 వరకు పనిచేశారు. పై మూడు ప్రదేశాలలోనే ఆదర్శ ఉపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వహించడమే గాక సంఘసేవా కార్యక్రమాలు కూడా సాగించారు. పాతకమూరులో బీద విద్యార్థుల వసతి గృహం ఏర్పాటు చేశారు. దర్శిలో స్థానిక అధికారుల సహకారంతో తాలూకా భవన నిర్మాణానికి కృషిచేశారు. క్లబ్ కార్యదర్శిగా, స్థానిక కో ఆపరేటివ్ స్టోర్సు కార్యదర్శిగా పనిచేశారు. వారికి సంగీతంలో, నాటకాలలో అభిరుచి కారణంగా కొన్ని సాంఘిక నాటకాల ప్రదర్శనకు కృషిచేశారు. వాటిల్లో కొన్ని పాత్రలు కూడా ధరించారు . 1948 లో చెన్నుపాటి లక్ష్మయ్య నాయకత్వాన గుంటూరులో టీచర్స్ ఫెడరేషన్ పునరుద్ధరణ జరిగినపుడు అందులో సభ్యత్వాన్ని స్వీకరించటమే కాక దర్శి తాలూకా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 1948 లో 'ఉపాధ్యాయ' పత్రిక సంపాదక వర్గ సభ్యులుగా పత్రికా నిర్వహణలో పాల్గొన్నారు.

1948 లో కనిగిరి తాలూకా మహాసభలో విద్యాశాఖాధికారి నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఆనాటి రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.మాణిక్యాంబ, సింగరాజు గార్ల నాయకత్వంలో వందలాది మంది ఉపాధ్యాయులను సమీకరించి, సాగించిన ఉద్యమం "శెభాష్ కనిగిరి" ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో ఉజ్వల ఘట్టంగా నిలిచింది. ఈ ఉద్యమమే సింగరాజు గారి ఉపాధ్యాయ ఉద్యమ జీవితానికి మలుపు తిప్పింది.

1949 లో నర్సారావు పేటలో జరిగిన ఎ.పి.టి.యఫ్ జనరల్ కౌన్సిల్ సమావేశం ప్రథమంగా సింగరాజు ను ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. ఆనాటి నుండి ఏ.పి.టి.యఫ్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగి 1992 లో విజయవాడలో జరిగిన జనరల్ కౌన్సిల్ సమావేశంలో ప్రధాన కార్యదర్శిగా పదవీ విరమణ చేశారు.1949 నుండి 1992 వరకు ఎ.పి.టి.యఫ్‌కు ప్రధాన కార్యదర్శిగా 43 సంవత్సరాల పాటు పనిచేశారు.

1947 లో ఏపిటియఫ్ ఆవిర్భావం నుండే ఫెడరేషన్ సభ్యులుగా చేరి నెల్లూరు జిల్లా దర్శి తాలూకా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. 1947 లో ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా వున్నపుడు వేతనాల పెంపుదల తలపెట్టిన సమ్మె కార్యక్రమాల్లో ఉధృతంగా పనిచేశారు. ఉపాధ్యాయుల వాణిని బలంగా వినిపించేవారు. విద్యా-ఉపాధ్యాయ సమస్యలను మాత్రమే గాక పలు ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్ళారు. సమస్యలను విశ్లేషించి వివరించడంలో, ప్రభుత్వాన్ని ఒప్పించడంలో చక్కటి వాగ్దాటితో పరిణితిని చూపించేవారు. 1947, మే 17 న రాజీ కుదిరి వేతనాల పెంచబడ్డాయి.

1947 లో ఆవిర్భవించిన ఏ.పి.టి.యఫ్ వేగవంతంగా పెరుగుతూ విస్తరిస్తూ ఉపాధ్యాయుల ఛాంపియన్ గా రూపొందుతున్న దశను పాలకులు గమనించారు. సంఘ స్వాతంత్ర్యాన్ని హరించే 416 జీ.వోను ఆధారంగా తీసుకుని ఆనాటి మద్రాసు ప్రభుత్వం, నెల్లూరు జిల్లా బోర్డు కుమ్మక్కై, సింగరాజుని ఉపాధ్యాయ ఫెడరేషన్ నుండి దూరం చేయాలని బెదిరించారు. వారి బెదరింపులకు సింగరాజు బెదరలేదు. సరికదా 416 జి.వో రాజ్యాంగ విరుద్ధం కాబట్టి అది చెల్లదని మద్రాసు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసి, అందరినీ బోను ఎక్కించారు. వాద ప్రతివాదనల తర్వాత 1951, అక్టోబరు 19 న హైకోర్టు సదరు 416 జి.వొను రద్దు చేసి, ఉపాధ్యాయులకు సంఘ స్వతంత్ర హక్కు వుందని చారిత్రాత్మకమైన తీర్పు నిచ్చింది.

ఉపాధ్యాయులకు విద్యారంగానికి సింగరాజు చేసిన సేవలను గుర్తించిన ఉపాధ్యాయులు అధ్యాపకులు 1952 లో మద్రాసు శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో ఎం.ఎల్.సిగా వీరిని ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక 1955,1964,1970 సంవత్సరాల్లో శాసన మండలికి జరిగిన ఎన్నికల్లో ఏ.పి.టి.యఫ్ అభ్యర్థిగా ఘనవిజయం సాధించారు. శాసనమండలి సభ్యునిగా విద్యా రంగానికి, ఉపాధ్యాయ తరానికి, అనేక ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేసి, ఆదర్శంగా సేవలందించారు.

రెండు దశాబ్దాల నూతన ఆర్థిక విధానాల అమలు ఫలితంగా విద్యా రంగ ప్రైవేటీకరణ చట్టబద్ధంగా జరుగుతోంది. సరళీకృత విధానాల వలన పాఠశాల విద్యా రంగంలో 40 శాతం విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చేరుతున్నాయి. సింగరాజు కలలుగన్న ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రత, నాయకత్వం వహించి, సాధించిన పెన్షన్ సౌకర్యం కల్లలైనాయి. ఉద్యోగ భద్రత లేని విద్యా



వాలంటీర్లు, పారా టీచర్లు, ప్రభుత్వ విద్యా సంస్థల్లోనికి వచ్చారు. పోరాడి సాధించిన పెన్షన్ సౌకర్యం రద్దయి నూతన కాంట్రిబ్యూటరీ పెన్షన్ పద్ధతి వచ్చి, పదవీ విరమణ తర్వాత భద్రత లేని వృద్ధాప్య జీవితం రానున్నది. ఈ విధానాన్ని తొలగించి పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని వాగ్దానం చేసి జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టి ముఖ్యమంత్రి అయ్యారు. సమస్యకు పరిష్కారం చూపెట్టాలని అనేక కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి.

సింగరాజు ఉద్యమ నేతగా ఎంత ఉన్నతుడో వ్యక్తిగా కూడా అంతే ఉన్నతుడు. నిరాడంబరత, స్వచ్ఛమైన మానవీయత, నిజాయితీ, నిస్వార్థము, ప్రజాస్వామిక స్వభావము ఆయన వ్యక్తిత్వ విశిష్టతలు. కార్యకర్తలు, ఉపాధ్యాయులు, సోదర ప్రజాసంఘాలు, ప్రజల మన్ననలను ఆదరాభిమానాలను అపూర్వంగా చూరగొన్న ఉదాత్తమైన మనిషి సింగరాజు. ఆయన జీవితమే ఒక ఉద్యమం. బతకలేని బడిపంతులు అన్న నానుడిని అబద్ధం చేయడానికి జీవితకాలం ఉద్యమించి జయించిన ఉద్యమకారుడు. ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో మేరునగర ధీరుడైన మహోపాధ్యాయ సింగరాజు రామకృష్ణయ్య జీవితంనుండి స్ఫూర్తి పొందుతూ ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ విద్యారంగంలో ప్రజానుకూల విధానాలకోసం ఇప్పటికంటే ఎక్కువగా పోరాడాల్సిన అవసరమున్నది.

సింగరాజు ఆగష్టు 27, 2002 న తుదిశ్వాస విడిచారు.

**డా.జొన్నకూటి ప్రమోద్ కుమార్,**
**పైడిమెట్ట. 9490833108**

# ఇంజనీరింగ్ పబ్లిక్ వర్క్స్ లో కొన్ని విభాగాలు విలీనం: కమిషనర్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ పబ్లిక్ వర్క్స్ లో కొన్ని విభాగాలను విలీనం చేస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వీఎంఆర్డిఏ చిల్డ్రన్ హెరీనా థియేటర్లో వార్డ సచివాలయ ఎమినిటీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జివిఎంసి ఇంజనీరింగ్ పబ్లిక్ వర్క్స్ లో జివిఎంసి విద్యుత్తు, మొక్కల విభాగం, గ్రీనరీ జంక్షన్ల అభివృద్ధి మొదలైనవి విలీనం చేసి ఆ బాధ్యతలను ఆయా సచివాలయ పరిధిలోని ఎమినిటీ కార్యదర్శులకు అప్పజెప్పడం జరిగిందని తెలిపారు. వార్డ్ సచివాలయ పరిధిలోని ఇమ్యూనిటీ కార్యదర్శులు ఇకపై ఆయా వార్డులోని రోడ్లు, వీధి దీపాల నిర్వహణ, మొక్కల సంరక్షణ, జంక్షన్ల అభివృద్ధి లాంటి విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుతం వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ఆయా వార్డుల పరిధిలోని ప్రధాన గెడ్డలలోని వ్యర్థాల తొలగింపు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. కార్యదర్శులు వర్షపు నీటి నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా చూడవలసిన బాధ్యత కార్యదర్శులదేనని తెలిపారు.

ప్రస్తుతం నగరంలో గ్రీన్ కవర్ 35% ఉందని విశాఖలో పరిశ్రమలు అధికంగా ఉన్నందున పొల్యూషన్ లో నగరం ఆరెంజ్ కేటగిరీలో ఉందన్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున సచివాలయ పరిధిలో 30,40,60 అడుగుల రోడ్లను గుర్తించి ఆ రోడ్లలో గ్రీనరీ పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నీడనిచ్చే మొక్కల నాటేటప్పుడు ఆ రోడ్డు మార్గంలో ఎలక్ట్రికల్ పోల్స్ భూగర్భ డ్రైనేజీ, కాలువలు, విద్యుత్ లైన్స్, వాటర్ పైప్స్, కేబుల్ వైర్లు ఉన్నవి లేనివి గుర్తించి ప్లాన్ ప్రకారం మొక్కలు నాటాలని ఆదేశించారు. అందుకు ప్రతి ఎమినిటీ కార్యదర్శికి రోడ్డు మ్యాపింగ్ యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చామని నేడు మీకు ఆ యాప్ ను ఏ విధంగా ఉపయోగించాలి అన్న దానిపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామన్నారు. జులై 1వ తేదీ నుండి స్వచ్ఛ సర్వేక్షణ 2023 లో అందరూ పాల్గొని సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని, అలాగే మీ పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరిచే ఫీడ్ బ్యాక్ చేయించాలని తద్వారా విశాఖ నగరాన్ని స్వచ్ఛ సర్వేక్షన్ లో ప్రథమ స్థానంలో నిలపాలన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, డిడిహెచ్ దామోదర్ రావు, పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉపకార్య నిర్వహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు, ఇమ్యూనిటీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు అనుమతులు లేవు



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండల ప్రజలకు పోలీస్ వారు తెలియజేయునది ఏమనగా వ్యక్తిగత కార్యక్రమాలకు, పుట్టిన రోజు వేడుకలుకు, పెళ్లిళ్ల కు మరియు ఇతర కార్యక్రమాలలో డాన్స్ బేబీ డాన్స్, రెలారే రేల, ఇతర సాంఘిక నాటకములు కొరకు స్టేజ్ మరియు మైక్ అనుమతులు లేనట్లు తెలిపారు. కేవలం గ్రామ పండగలు, వేడుకలలో మాత్రమే ఉన్నత అధికారులు ఆదేశాలు మేరకు స్టేజ్ మరియు మైక్ అనుమతులు ఇవ్వబడును. ఎటువంటి అనుమతులు లేకుండా స్టేజ్ మరియు మైక్ , సౌండ్ సిస్టం ఏర్పాటుచేసిన వారి పైన మరియు డాన్సర్స్ పైన చట్టపరమైన చర్యలు తీసుకొన బడును కావున పరవాడ మండల ప్రజలు ఈ విషయమును గ్రహించవలసిందిగ సీఐ పెదిరెడ్ల ఈశ్వరరావు తెలియజేశారు.

# విద్యార్థి దశనుంచే తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి గవరపాలెం ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ను సందర్శిచారు . విద్యార్థులకు ఆధునిక టెక్నాలజీ ,ప్రాజెక్ట్ , లాబ్స్ ను స్వయముగా సందర్శించి సంబంధిత విభాగాధిపతులతో మాట్లాడి వారియెక్క సందేహాలను అడిగి తెలుసుకొన్నారు . విద్యార్థి దశనుంచే తమ లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి చదవాలని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు తెలిపారు .విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహనా కల్పించి , గేమ్స్ ని ఆడించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ అందజేశారు. దాడి రత్నాకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు . తమ విద్యారులకు ఈ లాబ్స్, టెక్నాలజీ , సందర్శించడము వలన మరింత విజానము సంపాదించారని గవరపాలెం ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు నీరజ హర్షం వ్యక్తం చేసారు , విద్యార్థుల తో పాటు హైస్కూల్ ఉపాధ్యాయులు లక్ష్మి ,రమాదేవి , గుణ ఈ లాబ్స్ ను సందర్శిచారు . ఈ ప్రాజెక్ట్ ఎక్సిబిషన్ లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు ,అకాడమిక్ కో ఆర్డినేటర్ కే పార్వతి ,ఎ కృష్ణ నాగ్ ,బి సుధీర్ ఫిసికల్ డైరెక్టర్ బి శ్రీనివాస రావు పాల్గొన్నారు .





## పిఠాపురం కాలనీ సమాచారం










క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8008767633, 7981904385











VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813.